## కొత్త రికార్డు పతనానికి భారత రూపాయి

భారత కరెన్సీ రూపాయి రోజురోజు కు ఒత్తిడిని ఎదుర్కుంటోంది. గురువారం మరింత పతనం కావడంతో చరిత్రలోనే కనిష్టానికి చేరింది. బడా కార్పొరేట్ కంపెనీలు ఎక్కువగా డాలర్లను కొనుగోలు చేయడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం వైపు స్పష్టమైన పురోగతి లేకపోవడం వంటి కారణాలతో గురువారం భారత రూపాయి రూ. 90.46కి క్షీణించింది. డిసెంబర్ 4 నాటి మునుపటి రికార్డు స్థాయి రూ. 90.42 కంటే ఇది మరింత పతనమైంది. సమీప కాలంలో ఇదే ధోరణి కొనసాగితే రూపాయి రూ. 90.70 స్థాయికి క్షీణించవచ్చని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ విదేసీ మారక ద్రవ్య విశ్లేషకులు దిలీప్ పర్మార్ అన్నారు. రూపాయి పతనమ కొత్త రికార్డులకు పడిపోతుండటంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) రంగంలోకి దిగింది.

www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 13 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 109 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-



# ఎవరి లెక్కలు వారివే

### పల్లె పోరు తొలి ఫలితాలపై ప్రధాన పార్టీల్లో సంతృప్తి

గ్రామాల్లో పరిస్థితి తమకు అనుకూలంగానే ఉందంటూ విశ్లేషణలు

ఇంకా మరిన్ని సర్పంచ్ స్థానాలు రావాల్సిందనే భావనలో కాంగ్రెస్

అధికార పార్టీని దీటుగా ఎదుర్కొన్నామంటున్న బీఆర్ఎస్

బలం మరింత పెంచుకోవాలంటున్న బీజేపీ నేతలు

హైదరాబాద్

తొలి విడత పంచాయతీ సమరం ముగిసింది. ఫలితాలు కూడా శుక్రవారం ఉదయం కల్లా పూర్తి స్థాయిలో వచ్చేశాయి. ఈ నేపథ్యంలో తొలి విడత పోరుపై రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పక్షాల్లో అంతర్గత విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. అత్యధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలు గెలుపొందడంపై కాంగ్రెస్ పార్టీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లో పంచాయతీ ఫలితాలు జోష్‌ను నింపాయి. మరోవైపు బీజేపీ కూడా పల్లె పోరు ఫలితాలను సానుకూలంగా చూస్తుండటం గమనార్హం. అధికార పార్టీ విషయానికొస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలు నిదర్శనమని - మిగతా3లో



### భూకంపాల నివారణ

## కోర్టు పనా?

- పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- భూకంపాల నష్టంపై దాఖలైన పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- 'అందరినీ చంద్రుడిపైకి తరలించాలా?' అంటూ ఘాటుగా ప్రశ్నించిన ధర్మాసనం
- మన దేశాన్ని జపాన్‌తో పోల్చడం సరికాదని హితవు
- ప్రభుత్వ విధానాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసిన కోర్టు



## రాహుల్‌గాంధీ ఒక అబద్ధాల దుకాణం

- అధికార బీజేపీ విమర్శలు
- రాహుల్‌గాంధీ తనను తాను ఒక అబద్ధాల దుకాణంగా నిరూపించుకుంటున్నారు
- కాంగ్రెస్ తీరును ఎండగడుతుంటే కాంగ్రెస్ సభ్యులు బిత్తరపోయారు



## విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేం

- పండుగల సమయంలో టికెట్ల ధరల పెరుగుతాయి
- ఛార్జీలపై దేశవ్యాప్తంగా పరిమితి విధించడం ఆచరణాత్మకం కాదు
- నియంత్రణ లేని మార్కెట్ కారణంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది
- ఈ రంగం అభివృద్ధి చెందడానికి నియంత్రణ సడలింపులు జరిగాయి

### పల్లెల నుంచే కాంగ్రెస్‌కు

## కౌంట్ డౌన్

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శం
- పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగింది



హైదరాబాద్

తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్య తిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ - మిగతా3లో

### మరోసారి అన్నాహజారే

## నిరాహార దీక్ష

- జనవరి 30న నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు వెల్లడి
- లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం
- ప్రజా సంక్షేమానికి లోకాయుక్త ఎంతో కీలకమన్న అన్నాహజారే



# టికెట్ ఉన్న వారే మెస్సీ మ్యాచ్‌కు రండి

- డిస్ట్రిక్ట్ యాప్‌లో బుక్ చేసుకోండి
- హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు
- స్టేడియం ఆవరణంలో 2,500 మంది పోలీసులతో భద్రత
- మెస్సీతో 5 నిమిషాలు పాటు మ్యాచ్ ఆడనున్న సీఎం రేవంత్ రెడ్డి
- మహిళలు భద్రతకు షీటీమ్స్, యాంటీ ఈవ్ టీజింగ్ బృందాలు విధుల్లో ఉంటాయి



హైదరాబాద్

ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్ విజిట్ సందర్భంగా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మెస్సీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇమేజ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మ్యాచ్ ఆడుతున్న నేపథ్యంలో స్టేడియం ఆవరణంలో 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనుంది. దీంతో ఆ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ ఏర్పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సుమారు 300 మంది ట్రాఫిక్ పోలీసులను నియమించారు. 1500 మంది లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు ఎస్బీ, సీసీస్, ఎస్వోటీ, ఆక్టోపస్ బలగాలను మోహరించనున్నారు. మెస్సీ ఈవెంట్ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్?బాబు పలు సూచనలు చేశారు. నేటి సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ ఈవెంట్?కు టికెట్లు ఉన్న వాళ్లే రావాలని అన్నారు. స్టేడియంకు వచ్చే వాళ్లు ఎవరైనా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. కార్లలో వచ్చే వారు సీట్లకు తగినంతమంది - మిగతా3లో

# పెరిగిన చలి.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్

ఉత్తరాది నుంచి వీస్తున్న గాలులతో చలి తీవ్రత బాగా పెరిగింది

పలు జిల్లాల్లో మరింత చలి తీవ్రత.. పొగ మంచు పెరిగే అవకాశం

శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం

వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్

ఉత్తరాది నుంచి శీతల గాలులు వీస్తున్నాయి. దాంతో తెలంగాణలో చలి తీవ్రత పెరిగిందని హైదరబాద్‌లోని వాతావరణ కేంద్రం శుక్రవారం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు తెలిపింది. ఉత్తర, పశ్చమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని పేర్కొంది. శుక్ర, శనివారాల్లో శీతల, - మిగతా3లో




## వారికి కూడా అందుబాటులో ఓటీటీ కంటెంట్

- కేంద్రం మార్గదర్శకాలు
- వినికిడి, దృష్టి లోపం ఉన్నవారికి కూడా అందుబాటులోకి ఓటీటీ కంటెంట్
- ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసిన కేంద్రం
- ఈ నిబంధనలను రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదన



# విమాన టికెట్ల ధరలను ఏడాది పొడువునా నియంత్రించలేం



ఇటీవల ఇండిగో సంక్షోభం సమయంలో విమాన చార్జీలు విపరీతంగా పెరిగాయి. దాంతో కేంద్రం ప్రభుత్వం రంగంలోకి దిగి టికెట్ల ధరలపై పరిమితిని విధించింది. తాజాగా విమాన చార్జీల నియంత్రణపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. విమాన టికెట్ల ఛార్జీలను ఏడాది పొడువునా నియంత్రించలేమని పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్‌లో స్పష్టం చేశారు. పండుగల సమయంలో టికెట్ల ధరల పెరుగుతాయని.. ఛార్జీలపై దేశవ్యాప్తంగా పరిమితి విధించడం ఆచరణాత్మకం కాదని తెలిపారు. నియంత్రణ లేని మార్కెట్ కారణంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ రంగం అభివృద్ధి చెందడానికి నియంత్రణ సడలింపులు జరిగాయన్న ఆయన.. అసాధారణ వృద్ధిని చూసిన ఇతర దేశాలు నియంత్రణ ఎత్తివేసిందన్నారు. దాంతో మరిన్ని కంపెనీలు ఈ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహిస్తుందని చెప్పారు. మార్కెట్ డైనమిక్స్ ఆధారంగా ధరలుంటాయని.. అంతిమంగా ప్రయాణీకులు అతిపెద్ద లబ్ధిదారులుగా నిలుస్తారన్నారు. విమాన ఛార్జీలపై నియంత్రణ ఎత్తివేయాలని కోరుతూ ఓ సభ్యుడు ప్రైవేట్ మెంబర్ బిల్లుపై ఆయన స్పందించారు. నియంత్రణ సడలింపు ఆలోచన ఇప్పటికీ కొనసాగుతోందని.. మనం పౌర విమానయాన రంగాన్ని అభివృద్ధి చేయాలనుకుంటే, అతి ముఖ్యమైన అవసరం ఏమిటంటే.. మరిన్ని కంపెనీలు మార్కెట్లోకి ప్రవేశించగలిగేలా దానిపై నియంత్రణలు తొలగించడమే నన్నారు. మార్కెట్ నియంత్రణ సడలింపు ఉన్నప్పటికీ.. ప్రస్తుత రూపంలో ఉన్న విమాన చట్టం దుర్వినియోగం జరిగే అవకాశం ఉన్న అసాధారణ పరిస్థితులలో జోక్యం చేసుకుని పరిస్థితిని సరిదిద్దే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇస్తుందని.. ఇందులో ప్రయాణీకుల నుంచి అసమంజసమైన ఛార్జీలను నివారించడానికి చార్జీలపై పరిమితిని నిర్ణయించడం సైతం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు.

# మరోసారి అన్నాహజారే నిరాహార దీక్ష




ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నాహజారే (88) మరోసారి నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. మహారాష్ట్రలోని తన స్వగ్రామమైన రాలేగావ్‌సిద్ధిలో జనవరి 30న ఈ నిరసనను చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమానికి లోకాయుక్త ఎంతో ముఖ్యమైనదని, అయినప్పటికీ ప్రభుత్వం పదేపదే హామీలు ఇచ్చి విస్మరిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా తాను నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తాను చేపట్టబోయే ఈ దీక్ష ఆఖరి నిరసన అవుతుందేమోనని కూడా ఆయన పేర్కొన్నారు. లోకాయుక్త చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2022లో అన్నాహజారే తన స్వగ్రామంలో నిరాహార దీక్ష చేపట్టారు. లోకాయుక్తను అమలు చేస్తామని అప్పట్లో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో ఆయన దీక్షను విరమించారు. ఆ తర్వాత ఒక కమిటీ చట్టాన్ని రూపొందించింది. ఈ బిల్లును మహారాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. అయితే ఈ చట్టం ఇంకా క్షేత్రస్థాయిలో అమలు కాలేదని అన్నాహజారే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోకాయుక్త చట్టం అమలుపై ముఖ్యమంత్రి ఫడ్నవీస్‌కు తాను ఏడు లేఖలు రాసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆయన విమర్శించారు. లోకాయుక్తను ఇప్పటికీ క్షేత్రస్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదో తనకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

# బీహార్‌లో ఎయిడ్స్ కలకలం



**పాట్నా :** సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం మనదేశంలో హెచ్ఐవి అధికంగా ఉండేది. సురక్షితం కానీ శృంగారంలో పాల్గొనడం వల్ల చాలామంది హెచ్ఐవి బారిన పడేవారు. ఈ వ్యాధి వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అప్పట్లో ఐక్యరాజ్యసమితి హెచ్ఐవి మీద యుద్ధం ప్రకటించడంతో హెచ్ఐవి తగ్గుముఖం పట్టింది. ఇప్పటికి కూడా ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాలలో హెచ్ఐవి కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఇక మనదేశంలో చూసుకుంటే హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతూనే ఉన్నప్పటికీ.. ఒక రాష్ట్రంలో మాత్రం రికార్డు స్థాయిలో హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి.సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఓ పోస్ట్ ప్రకారం.. మన దేశంలోని బీహార్ రాష్ట్రంలో ఓ జిల్లాలో 7,400 హెచ్ఐవి కేసులు నమోదయ్యాయి. ఇందులో 400 మంది చిన్నారులు కూడా ఉండడం విశేషం. 7400 హెచ్ఐవి బాధితులలో 3,544 మంది మహిళలు, 2,733 మంది పురుషులు ఉన్నారు. సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన పోస్ట్ విపరీతంగా సర్క్యులేట్ అవుతున్న నేపథ్యంలో రకరకాల చర్చలు మొదలయ్యాయి.. కొందరేమో ఒక మత ఆచారం ప్రకారం బీహార్ రాష్ట్రంలో నుదుటిమీద కత్తితో ఘాటు పెట్టుకుంటారని.. దీనివల్ల హెచ్ఐవి వ్యాప్తి చెంది ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మరికొందరేమో ఈ వీడియో ఉత్తర ప్రదేశ్ లో తీసిందని.. దానిని అనవసరంగా బీహార్ రాష్ట్రానికి ఆపాదిస్తున్నారని వివరిస్తున్నారు.వాస్తవానికి హెచ్ఐవి వ్యాప్తి అనేది కొంతకాలంగా మన దేశంలో తగ్గుముఖం పట్టింది. ఈ వ్యాధి పై ప్రభుత్వం విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తోంది. మరోవైపు శృంగారం లో పాల్గొనేటప్పుడు చాలామంది రక్షణ విధానాలను పాటిస్తున్నారు. అందువల్ల హెచ్ఐవి వ్యాప్తి చాలావరకు తగ్గిపోయింది. అయితే సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న పోస్ట్ ప్రకారం బీహార్ రాష్ట్రంలో ఈ వ్యాధి తీవ్రంగా ఉందని తెలుస్తోంది. అయితే దీనిపై ఇంతవరకు బీహార్ ప్రభుత్వం గానీ.. అక్కడి అధికారులు గాని ఎటువంటి అఫీషియల్ నోట్ విడుదల చేయలేదు.బీహార్ రాష్ట్రం పరువు తీయడానికే కొంతమంది ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో తమ రాష్ట్రం మీద లేనిపోని దుష్ప్రచారాలు చేస్తున్నారని.. ఇది సరైన విధానం కాదని చెబుతున్నారు. బీహార్ వెనుకబడిన రాష్ట్రం అయినప్పటికీ.. ఇక్కడి ప్రజలమైన తాము అడ్డగోలు పనులు చేయమని చెప్తున్నారు. ప్రభుత్వం మాకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని.. చివరి కి శృంగారం జరిపే విషయంలో కూడా తమకు ఒక అవగాహన ఉందని అక్కడి ప్రజలు అంటున్నారు.బీహార్ రాష్ట్రం కొన్ని రంగాలలో వెనుకబడిపోయినప్పటికీ మిగతా వాటిల్లో అంత అడ్డగోలుగా లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. అడ్డగోలు రోగాలను తెచ్చుకోవడానికి తాము సిద్ధంగా లేమని.. తాము నాగరికులమని.. అనాగరిక జీవితం గడిపే దౌర్భాగ్యం మాకు లేదని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తమమీద ఆరోపణలు చేసేవారు.. మరొకసారి పునరాలోచన చేసుకోవాలని బీహార్ ప్రజలు సూచిస్తున్నారు.

# ఈ-సిగరేట్ వ్యవహారం.. టీఎంసీపై ఫిర్యాదు చేసిన బీజేపీ ఎంపీ



పార్లమెంట్ సమావేశాల్లో ఈ-సిగరెట్ వ్యవహారం దుమారం రేపింది. లోక్‌సభలో టీఎంసీ ఎంపీ ఈ-సిగరెట్ తాగారని బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. తాజాగా ఈ వివాదం కొత్త మలుపు తీసుకున్నది. టీఎంసీపై అనురాగ్ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశారు. టీఎంసీ ఎంపీ పార్లమెంటరీ రూల్స్‌ను, చట్టాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పీకర్‌ను కోరారు. ఈ-సిగరెట్లపై కొనసాగుతున్న వివాదం మధ్య.. గురువారం పార్లమెంట్ ఆవరణలో టీఎంసీ సీనియర్ ఎంపీ సౌగతా రాయ్ ధూమపానం చేస్తూ కనిపించారని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. దేశంలో చాలాకాలంగా వాటిపై నిషేధం అమలులో ఉందని.. టీఎంసీ ఎంపీ అనుమతి తీసుకున్నారా? అని స్పీకర్‌ను అడగ్గా.. లేదని ఓం బిర్లా సమాధానం ఇచ్చారు. కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, గజేంద్ర సింగ్ సైతం అనురాగ్ ఠాకూర్‌కు మద్దతు తెలుపుతూ.. ఎంపీపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సౌగతా రాయ్ స్పందిస్తూ సిగరెట్ బయట తాగొచ్చని సౌగతా రాయ్ పేర్కొనగా గజేంద్ర సింగ్ జోక్యం చేసుకొని.. 'ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నావ్. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం శిక్షార్హమైన నేరం. ఒక ఎంపీగా ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో ఆలోచించాలి' అన్నారు. అయితే, 2019లో ఈ-సిగరేట్లను నిషేధించారని, పార్లమెంట్ ఆవరణలో ఎంపీ వాటిని ఉపయోగిస్తే అది సభ గౌరవానికి అవమానమని కేంద్రమంత్రులు పేర్కొన్నారు. అయితే, టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ ఇది చిన్న విషయమంటూ తోసిపుచ్చారు. ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దని కోరారు. తాను సభలో లేనని.. ఎవరు ఫిర్యాదు చేశారో తనకు తెలియదన్నారు. ఇది స్పీకర్‌కు సంబంధించిన విషయమన్నారు. పార్లమెంట్ వెలుపల ధూమపానం వెలుపల ధూమపానం అనుమతి ఉంటుందని.. లోపల కాదని రాయ్ స్పష్టం చేశారు. టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ ఈ విషయంలో బీజేపీ ఆరోపణలను మండిపడ్డారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో వందలాది మంది ఎంపీలు ధూమపానం చేస్తున్నారని ఆజాద్ విమర్శించారు. గురువారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనురాగ్ ఠాకూర్ టీఎంసీ ఎంపీపై ఆరోపణలు చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి దర్యాప్తుకు ఆదేశించాలని ఠాకూర్ స్పీకర్ ఓం బిర్లాను కోరారు. నిబంధనల ఉల్లంఘనను సహించబోమని, సభ నిబంధనల ప్రకారం దర్యాప్తు నిర్వహిస్తామని స్పీకర్ ఆయనకు హామీ ఇచ్చారు.

## భూకంపాల నివారణ కోర్టు పనా?



భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌ను తిరస్కరిస్తూ, "అయితే ఇప్పుడు ప్రతి ఒక్కరినీ చంద్రుడిపైకి తరలించాలా?... అయినా భూకంపాల నివారణ కోర్టు పనా?" అని ఘాటుగా వ్యాఖ్యానించింది. భారత్‌లో సుమారు 75 శాతం మంది ప్రజలు భూకంపాలు సంభవించే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారి భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జపాన్‌లో భూకంపాలు వచ్చినా అక్కడి ఆధునిక సాంకేతికత, పటిష్టమైన భవన నిర్మాణాల వల్ల నష్టం తక్కువగా ఉంటుందని పిటిషన్‌లో ప్రస్తావించారు. అదే తరహాలో ఇక్కడ కూడా ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు నిర్వహణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వాదనలను తోసిపుచ్చింది. "మన దేశ పరిస్థితులను జపాన్‌తో ఎలా పోలుస్తారు? అలా పోల్చాలంటే ముందు మన దేశంలోకి అగ్నిపర్వతాలను తీసుకురావాలి. భూకంపాల నష్టాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాల్సింది ప్రభుత్వం... న్యాయస్థానం కాదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెబుతూ పిటిషన్‌ను కొట్టివేసింది. హిమాలయాల కారణంగా భారతదేశం కూడా భూకంప ప్రభావిత దేశమని, ప్రమాదకర ప్రాంతాల్లో భవన నిర్మాణ నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు ఎప్పటినుంచో సూచిస్తున్నారు.

## రాహుల్‌గాంధీ ఒక అబద్ధాల దుకాణం



లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన రాహుల్‌గాంధీపై అధికార బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. రాహుల్‌గాంధీని ఒక అబద్ధాల దుకాణంగా అభివర్ణించింది. రాహుల్ గాంధీ తనను తాను ఒక అబద్ధాల దుకాణంగా నిరూపించుకుంటున్నారని వ్యాఖ్యానించింది. లోక్‌సభలో వందేమాతరంపై, ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతుంటే ప్రతిపక్షం తేలిపోయిందని విమర్శించింది. కాంగ్రెస్ తీరును ఎండగడుతుంటే కాంగ్రెస్ సభ్యులు బిత్తరపోయారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రేమ్ శుక్లా ఎద్దేవా చేశారు. వందేమాతరంపై, ఎన్నికల సంస్కరణలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చల సందర్భంగా కాంగ్రెస్ సభ్యులు అద్భుత ప్రదర్శన కబరిచారన్న రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై శుక్లా స్పందించారు. ప్రతిపక్ష సభ్యులు చర్చలో తేలిపోయారని పేర్కొన్నారు.


## వారికి కూడా అందుబాటులో ఓటీటీ కంటెంట్




ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు అందిస్తున్న ఆడియో, వీడియో కంటెంట్‌ను వినికిడి, దృష్టి లోపం ఉన్నవారికి కూడా అందుబాటులోకి తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం ముసాయిదా మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ నేడు రాజ్యసభకు వెల్లడించారు. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో కంటెంట్ అందుబాటు'కు సంబంధించి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈ ఏడాది అక్టోబర్ 7న ప్రజాభిప్రాయం కోసం ఈ ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ నిబంధనలను రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, వికలాంగుల హక్కులపై ఐక్యరాజ్యసమితి ఒప్పందం, వికలాంగుల హక్కుల చట్టం-2016, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్-2021 కింద ఉన్న నైతిక నియమావళిని దృష్టిలో ఉంచుకుని ఈ మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి వివరించారు. గతంలో 2019 సెప్టెంబర్ 11న వినికిడి లోపం ఉన్నవారి కోసం టెలివిజన్ కార్యక్రమాల్లో కూడా ఇలాంటి ప్రమాణాలను జారీ చేసిన విషయాన్ని మంత్రిత్వ శాఖ గుర్తుచేసింది. భారత మీడియా, వినోద పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ నిర్ణయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఒక నివేదిక ప్రకారం, 2024లో 32.2 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత మీడియా మార్కెట్, 2029 నాటికి 7.8 శాతం వార్షిక వృద్ధి రేటుతో 47.2 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఓటీటీ స్ట్రీమింగ్ ఆదాయం కూడా 2024లో 2.27 బిలియన్ డాలర్ల నుంచి 2029 నాటికి 3.47 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని పీడబ్ల్యూసీ ఇండియా నివేదిక పేర్కొంది.

## కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు..

## జనగణనకు నిధుల కేటాయింపు



ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ శుక్రవారం కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి. బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అదేవిధంగా భారత్-ఒమన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌కు, బీమా రంగంలో ఫుల్ ఎఫ్‌డీఐలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కాగా జనగణనతోపాటే కులగణనను కూడా కేంద్రం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అయితే వ్యక్తుల కులం వివరాలు దాచి ఉంచుకునే అవకాశం పౌరులకు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. డిజిటల్ డాటాలో పౌరులు తమ వ్యక్తిగత వివరాలను హైడ్ చేసుకుంటే ఎవరికీ కనిపించవని, కేవలం ప్రాథమిక సమాచారం మాత్రమే కనిపిస్తుందని స్పష్టం చేశారు.

# రాజకీయంలో అదే గేమ్ రూల్!

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంది. ఇందుకు అభినందనలు. అయితే, ఈ రెండేళ్ల పాలన ప్రజలను సంతృప్తి పరిచిందా? అనేది ఇది చర్చనీయాంశం. ప్రభుత్వం ఏవైనా కొన్ని హామీలను నెరవేర్చడం మరికొన్నింటిలో విఫలం కావడం సహజం. కాగా, మొత్తమ్మీద ప్రజలు ఏమనుకుంటున్నారు? అన్న విషయంపై ఎవరి అంచనాలు వారివి. రేవంత్ ప్రభుత్వ పాలన రెండు అడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కు అనే చందంగా ఉందన్న అభిప్రాయం కలుగుతోంది. ఏదో చేయాలన్న తాపత్రయం, కొన్ని చేయలేక సతమతమవడం, ఆపైన బుకాయింపు, ప్రచారంతో జనాన్ని మాయ చేయాలన్న ప్రయత్నం కనిపిస్తాయి. కొన్ని విషయాలలో రేవంత్ గురువు చంద్రబాబు బాటలోనే అతిశయోక్తులు మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది.

ఓటుకు నోటు కేసు తర్వాత తెలంగాణలో తెలుగుదేశం పార్టీ క్షీణించుకుపోయిన నేపథ్యంలో రేవంత్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌లో చేరారు. తదుపరి పీసీసీ అధ్యక్ష స్థాయికి ఎదిగి అప్పటి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసరడం ఆయన రాజకీయ జీవితంలో పెద్ద మలుపు. ఆ దూకుడే రేవంత్ కలిసివచ్చిందని చాలా మంది నమ్ముతారు. సీఎం అయిన తర్వాత కూడా అదే పంథా కొనసాగించాలని చూస్తున్నప్పటికీ అన్నిసార్లు కలిసి వస్తున్నట్లు అనిపించదు. ఎన్నికల సమయంలో రేవంత్ ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని, చట్టబద్ధత తెస్తామని ప్రచారం చేశారు. అయితే, వీటిల్లో ఒక్క మహిళలకు ఉచిత బస్సు ?ప్రయాణం మినహా మిగిలిన వాటినేవీ పూర్తిగా నెరవేర్చినట్లు కనపడదు. రైతు రుణమాఫీ, కేసీఆర్ పథకం రైతుబంధు కొనసాగింపు, కౌలు రైతులకు వర్తింపు, ఎకరాకు రూ.15 వేలన్న హామీ, వ్యవసాయ కూలీలకు ప్రత్యేక పథకం, మహాలక్ష్మి కింద మహిళలకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, వృద్ధాప్య పింఛన్ రూ.నాలుగు వేలకు పెంపు, విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలల హామీలేవీ అమలు కాలేదనే చెప్పాలి.

తెలంగాణకు తలమానికమైన హైదరాబాద్ నగరాన్ని ఆక్రమణలు, కబ్జా వంటివాటికి దూరంగా ఉంచాలన్న ప్రయత్నం బాగానే ఉంది. హైడ్రా ద్వారా చెరువుల గర్భాలలో ఉన్న నిర్మాణాలను కూల్చారు. కానీ, ఈ సందర్భంలో పేద, మధ్యతరగతి వర్గాలకు తీరని నష్టం జరిగింది. వారు అప్పో, సప్పో చేసి కొనుగోలు చేసిన అపార్టుమెంట్లు, విల్లాలు తమ కళ్లెదుటే కూలిపోవడం చూసి తట్టుకోలేకపోయారు. అన్ని అనుమతులు ఉన్నాయన్న భావనతో వారు కొనుగోలు చేస్తే అవి చెరువు గర్భంలో ఉన్నాయంటూ హైడ్రా పలు చోట్ల కూల్చివేసింది. భారీ వర్షాలు పడినప్పుడు వరదలు రాకుండా చూడాలన్న ఉద్దేశం మంచిదైనా ఆచరణలో గందరగోళం వల్ల ప్రభుత్వానికి ప్రజలలో చెడ్డ పేరు రావడానికి ఆస్కారం కలిగింది. అదే సమయంలో పరపతి, సంపన్నుల ఆక్రమణల జోలికి పెద్దగా వెళ్లలేదన్న విమర్శలు వచ్చాయి. కొన్నిచోట్ల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకే నిర్మాణాలు కూల్చారు. హైదరాబాద్‌లో కొన్ని వేల కోట్ల ప్రభుత్వ భూములను రక్షించినట్లు హైడ్రా అధికారి రంగనాథ్ చెబుతున్నారు.

మూసీ సుందరీకరణ స్కీమ్ అమలుకు హడావుడి చేశారు కానీ, అక్కడ నివసించే పేద వర్గాల నిరసన, రాజకీయ పక్షాల ఆందోళనల నేపథ్యంలో అది ముందుకు సాగడం కష్టంగా మారింది. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ లావాదేవీలు తగ్గడానికి హైడ్రా యాక్టివిటీ కూడా కొంత కారణం అన్న భావన ఏర్పడింది. అయినా ఓవరాల్ ఎకానమీ వల్ల రియల్ ఎస్టేట్ కొంత తగ్గి ఉండవచ్చని, కానీ తిరిగి బాగానే పుంజుకుంటోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. దానికి తగినట్లే కోకాపేట వైపు ఎకరా రూ.150 కోట్ల నుంచి రూ.175 కోట్ల వరకు వేలంలో అమ్ముడుపోవడం సంచలనంగా ఉంది. అయినా మధ్య తరగతి నుంచి ఇళ్లు, స్థలాల కొనుగోళ్లు, అమ్మకాలు పెరగనంత వరకు ఈ రంగం స్తబ్ధతగా ఉంటుంది. ఫ్యూచర్ సిటీ ప్రమోషన్ కోసం రేవంత్ ప్రభుత్వం భారీ ఎత్తున గ్లోబల్ సమ్మిట్ నిర్వహించారు. ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించినా వారు రాలేదు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కూడా ఆహ్వానం పంపించారు. కానీ, ఎవరూ రాలేదు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి శివకుమార్ మాత్రం వచ్చి వెళ్లారు. పెట్టుబడుల ప్రతిపాదనలపై ఏపీలో మాదిరి అంకెల గారడీ మరీ ఎక్కువ చేసినట్లు అనిపించలేదు. పరిశ్రమల భూములను ఇతర అవసరాలకు వియోగించడానికి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి. కేవలం రిజిస్టర్డ్ విలువలో 30 శాతానికే పరిశ్రమల వారికి ఆ భూములు ఇవ్వాలన్న ప్రతిపాదనతో లక్షల కోట్ల స్కామ్ జరుగుతుందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. నగరంలో కాలుష్యం సమస్య నివారించడానికి తమ ప్రయత్నమన్నది రేవంత్ వాదనగా ఉంది. ఈ స్కీమ్ అమలు వల్ల ప్రభుత్వానికి కొంత మేర నిధులు సమకూరవచ్చు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వ రుణాలపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసేది. కానీ, ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే బాటలో ఉంది. గత ఆరు నెలల్లో నిర్దిష్ట రుణాలకన్నా 190 శాతం అధికంగా అప్పులు తీసుకున్నట్లు కొద్ది రోజుల క్రితం ఆంగ్ల పత్రికలలో కథనం వచ్చింది. ప్రభుత్వంలో అవినీతిపై కూడా పలు విమర్శలు ఉన్నాయి. కాళేశ్వరం, ఈ-ఫార్ములా రేస్ వ్యవహారాలలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లను ఇరుకున పెట్టడానికి ప్రయత్నించారు కానీ, ఎందువల్లో కాస్త వెనక్కి తగ్గినట్లు కనిపిస్తుంది. ప్రగతి భవన్‌ను ప్రజాభవన్‌గా మార్చినా, తొలుత చూపిన శ్రద్ధ ఇప్పుడు కనిపించకపోవడంతో జనం కూడా పెద్దగా రావడం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ స్థాయిలో వీక్‌గా ఉండడం రేవంత్‌కు ప్లస్ పాయింట్‌గా ఉంది. దానికి తోడు జూబ్లిహిల్స్ ఉప ఎన్నికను సవాల్‌గా తీసుకుని కాంగ్రెస్‌ను రేవంత్ గెలిపించారు. కాంగ్రెస్‌పై ప్రజలలో వ్యతిరేకత లేదని అనడానికి ఇది రుజువుగా తీసుకోరాదు. కాకపోతే తాత్కాలికంగా ఉపశమనంగా కనిపిస్తుంది. ఈ మూడేళ్లలో రేవంత్ జాగ్రత్తలు తీసుకుని ప్రజలలో ప్రభుత్వ ఇమేజీని పెంచుకోవడానికి గట్టి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. ఇదే సమయంలో రేవంత్ ప్రకటనలు మరీ అతిగా ఉండకుండా ఉంటే మంచిది. ప్రపంచంలోనే ఆదర్శంగా తెలంగాణను తయారు చేస్తున్నామని, తెలంగాణ రైజింగ్ అన్ స్టాపబుల్ అని, అభివృద్ధి కోసం ప్యూర్, క్యూర్, రేర్, దేశానికి తెలంగాణనే రోల్ మోడల్, ఢిల్లీకి నొయిడా-తెలంగాణకు కొడంగల్, అంతర్జాతీయ స్థాయికి లగచర్ల పారిశ్రామికవాడ, వచ్చే పదేళ్లలో తెలంగాణ ప్రపంచంలోనే టాప్.. ఇలాంటివి ఎన్నికల సమయంలో ఇచ్చే నినాదాలుగా కనిపిస్తాయి. కానీ, మళ్లీ ఎన్నికలు వచ్చేసరికి ఇవే కాంగ్రెస్‌కు, రేవంత్‌కు ప్రశ్నలుగా ఎదురవుతాయి. రేవంత్ ఒక నిజం చెప్పారు. కాళ్లలో కట్టెలు పెట్టడం-రాజకీయాలలో గేమ్ రూల్ అని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ ఆ వ్యూహాన్నే అమలు చేసి ఉండవచ్చు. ఇప్పుడు తనకు కూడా అదే సమస్య అవుతుందన్న అనుమానం ఉండవచ్చు. కాళ్లలో కట్టెలు పెట్టే అవకాశం లేకుండా చేసుకుని రేవంత్ ముందుకు వెళ్లగలుగుతారా? అన్నది కాలమే చెప్పాలి.

# ఫ్యూచర్ సిటీకి విపరీతమైన క్రేజ్



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ.. దేశంలో మరే ఇతర కొత్త నగర నిర్మాణానికి దక్కని అరుదైన ప్రాముఖ్యతను దక్కించుకుంది. 13,500 ఎకరాల్లో సువిశాలంగా రూపుదిద్దుకోనున్న ఈ నగరం, కేవలం రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 విజయంతోనే ప్రపంచ పారిశ్రామిక పటంలో కీలక గమ్యస్థానంగా నిలిచింది. ఈ సమ్మిట్‌లో 44 దేశాల ప్రతినిధులు హాజరు కావడం, రూ.5.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు జరగడం ఫ్యూచర్ సిటీ పట్ల ఇన్వెస్టర్ల విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది.దేశంలో ఇప్పటికే అనేక స్మార్ట్ సిటీలు, కొత్త నగరాల నిర్మాణ ప్రతిపాదనలు దశాబ్దాలుగా కేవలం కాగితాలకే పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి వేదికగా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం అనేది సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికత, కార్యాచరణ వేగానికి నిదర్శనం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమ్మిట్ ముగిసిన వెంటనే ఫ్యూచర్ సిటీ కార్యరూపం దాల్చడానికి మార్గం సుగమమైంది. మౌలిక సదుపాయాలు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్,(న్యా), ఎంటర్టైన్మెంట్, డిఫెన్స్, ఏఐ వంటి రంగాలకు లక్షల కోట్ల పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఈ ప్రాంతాన్ని నివాస కేంద్రంగా, వ్యాపార ? పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.భారత్ ఫ్యూచర్ సిటీ నగరాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరు విభాగాలుగా నిర్మించనున్నారు. ముఖ్యమైన నిర్మాణ ప్రక్రియలో భాగంగా డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయించారు, వచ్చే ఫిబ్రవరి చివరిలో నిర్మాణాలు ప్రారంభం కానున్నాయి. ఇక మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు మొదలవుతాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షల మేరకు ఈ 13,500 ఎకరాల నగరాన్ని జీరో కార్బన్ సిటీగా రూపొందించే లక్ష్యంతో.. నగరం అంతటా అర్బన్ ఫారెస్ట్‌లు, రెయిన్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు. లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో పరిశోధన, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఇక్కడ ఉంటాయి. ఈ నగరం సమగ్ర జీవన కేంద్రంగా ఉండనుంది. ఇక్కడ 13 లక్షల మందికి ఉద్యోగాలు, 9 లక్షల జనాభా కోసం నివాస సముదాయాలు ఏర్పాటవుతాయి. అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ వంతారతో వన్యప్రాణుల సంరక్షణ కేంద్రం ఏర్పాటుతో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్‌లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లు, స్టార్ హోటళ్లు, రేసింగ్ ట్రాక్‌లు వంటి వినోద, క్రీడా సౌకర్యాలు కూడా అందుబాటులోకి రానున్నాయి.భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అద్భుతమైన మౌలిక వసతులు, అత్యాధునిక రవాణా వ్యవస్థలతో ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలవనుంది. సమ్మిట్ విజయం తర్వాత దేశంలో ఏ కొత్త నగరానికి దక్కని ప్రాముఖ్యత ఈ ప్రాజెక్ట్‌కు దక్కింది. ఇది తెలంగాణ విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# వివాదంలో దువ్వాడ శ్రీనివాస్ జంట

**హైదరాబాద్ :** లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పార్టీపై పోలీసులు దాడి చేశారని సమాచారం. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని, తన పాపులారిటీని మరింత పెంచుకుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్ , మాధురిలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకుంటున్నారనే సమాచారంతో.. ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ గురువారం రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యంతో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా (ఎమ్మెల్సీగా) పనిచేస్తున్నారు. 2024లో ఆయన తన కుటుంబాన్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితో కలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళు _న్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు. ఇక రెండో వారం తనే తనూజతో డైరెక్ట్ నామినేషన్ చేయించుకొని, బిగ్‌బాస్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయి బయటికొచ్చేసింది. శివాజీకి ఇచ్చిన ఇంటర్వ్యూ, మరో యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూ తెగ వైరల్ అయ్యాయి.

## పెరిగిన చలి.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్

-మొదటిపేజీ తరువాయి

అతిశీతల గాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. దాంతో ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది.

ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్..

ఈ రోజు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

డిసెంబర్ 13వ తేదీ అంటే.. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

డిసెంబర్ 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. పదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## టికెట్ ఉన్న వారే మెస్సీ మ్యాచ్‌కు రండి

-మొదటిపేజీ తరువాయి

రావాలన్నారు. పార్కింగ్?కు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. గేట్ నంబరు 1 నుంచి ప్లేయర్లు, వీవీఐపీలకు ఎంట్రీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌కు ఇతర దేశాల నుంచి వచ్చే వారూ ఉంటారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రేక్షకులు క్రమశిక్షణ ఉండాలని సీపీ విజ్ఞప్తి చేశారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్?లతో పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. రాచకొండ కమిషనరేట్?లోని కమండ్ కంట్రోల్ సెంటర్?తో పాటు ఐసీసీసీ నుంచి కూడా మానిటర్ చేస్తామని వెల్లడించారు.

### స్టేడియం వద్ద మూడంచెల భద్రత

మహిళలు భద్రతకు షీటీమ్స్, యాంటీ ఈవ్ టీజింగ్ బృందాలు విధుల్లో ఉంటాయని తెలిపారు. సర్వేలెన్స్ కోసం ప్రత్యేక వాహనాలు ఉంటాయన్నారు. టికెట్లు ఫిజికల్?గా ఉండవు, డిజిటల్ టికెట్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఇక్కడ నెటవర్క్ ఇష్యూ రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. టికెట్లు తీసుకున్న వారు సాయంత్రం 3 గంటలకు ముందే స్టేడియంకి రావాలన్నారు. టికెట్లు లేని వాళ్ళు స్టేడియంకి రావొద్దని అన్నారు. స్టేడియం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇలాంటి ఈవెంట్లు హైదరాబాద్ ఇమేజ్?ను ఇంకాస్త పెంచుతాయని అన్నారు. పిచ్?కి ఏలాంటి ఇబ్బంది లేకుండా హెచ్?సీఏ ఏర్పాట్లు చేస్తుందని పేర్కొన్నారు.

### 5 నిమిషాల పాటు సీఎం రేవంత్ రెడ్డితో

టికెట్లు భౌతికంగా ఎక్కడా ఇవ్వట్లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ మ్యాచ్?కు సుమారు 25వేల మంది హాజరవుతారని అంచనాతో ఉన్నామన్నారు. ఈ మ్యాచ్ 20 నిమిషాల పాటు జరుగుతుందని పేర్కొన్నారు. మెస్సీ 5 నిమిషాలు పాటు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మ్యాచ్? ఆడతారు.

“టికెట్లు భౌతికంగా ఎక్కడ కూడా ఇవ్వటం లేదు. డిస్ట్రిక్ట్ యాప్?లో టికెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ మ్యాచ్?కు సుమారు 25వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నాం. ఈ మ్యాచ్ 20 నిమిషాల పాటు జరుగుతుంది. మెస్సీ 5 నిమిషాలు పాటు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మ్యాచ్? ఆడతారు. దానికంటే ముందు మ్యూజికల్ ఈవెంట్ ఉంటుంది.” – అనంతమ్, నిర్వాహకులు


## ఎవరి లెక్కలు వారివే

-మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీ నేతలు చెబుతున్నా..ప్రజాపాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో మాత్రం ఫలితాలు రాలేదన్న భావన అంతర్గతంగా వ్యక్తం అవుతోంది. క్షేత్రస్థాయిలో ఆశించిన మేరకు పని చేయకపోవడం వల్ల ఇలాంటి ఫలితాలు వచ్చాయా అన్న సందేహాలు కూడా నేతల్లో వ్యక్తం అవుతున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ సాధించిన స్థానాలపై దృష్టి సారించిన కాంగ్రెస్ నాయకత్వం.. జిల్లాల వారీగా గులాబీ పార్టీ గట్టి పోటీనిచ్చిన ప్రాంతాల్లో ఓట్ల గణాంకాలను పరిశీలించే పనిలో పడింది. రెండు, మూడు విడతల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కసరత్తు చేస్తోంది. ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు తొలి విడత సర్పంచ్ ఎన్నికలు ఊపిరి పోశాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పాటు ఉప ఎన్నికల్లోనూ ఓటమి పాలై నైరాశ్యంలో ఉన్న పార్టీకి గ్రామీణ ప్రాంత ప్రజలు మానసిక స్థైర్యాన్ని ఇచ్చారని, కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ బలంగానే ఉందనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇదే ఒరవడి కొనసాగించే యోచనలో ఉన్నారు. బీజేపీ కూడా ఫలితాలపై అంతర్గత లెక్కలు వేస్తోంది. పార్లమెంటు, అసెంబ్లీలో ఉన్న బలంతో పోలిస్తే పంచాయతీలు తక్కువగా వచ్చాయని, అయితే గత పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే తమ బలం పెరిగిందని కమలనాథులు భావిస్తున్నారు. మొత్తంగా 500 కంటే ఎక్కువ పంచాయతీలు గెలుచుకోవడం ద్వారా తెలంగాణలో రికార్డు సృష్టిస్తామని వారంటున్నారు. రెండంకెల స్థానాలు దక్కించుకోవడం ద్వారా గ్రామాల్లో తమ ఉనికి చాటుకున్నామని లెఫ్ట్ పార్టీలంటుండడం గమనార్హం.

# జమ్మికుంట వావిలాల ఆర్ అండ్ బి రోడ్డు ధ్వంసం

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** 20 కిలోమీటర్ల రోడ్డు గుంతలతో నిండిపోవడంతో ప్రజల నరకయాతన ఎన్నికలప్పుడు హామీలు అధికారంలో ఉన్నప్పుడు నిర్లక్ష్యం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం జమ్మికుంట: జమ్మికుంట పట్టణం నుండి వావిలాల గ్రామం వరకు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పూర్తిగా ప్రమాదకర మార్గంగా మారింది. రోజూ వందలాది వాహనాలు ప్రయాణించే ఈ రహదారి 20 కిలోమీటర్ల పొడవునా గుంతలు గుంతలుగా మారిపోవడంతో, ప్రయాణికులకు ఊహించని కష్టాలు ఎదురవుతున్నాయి. వర్షాలు పడితే నీళ్లు నిలిచిపోవడం, ఎండలో దుమ్ముతో నిండిపోవడం వల్ల ఈ మార్గంలో ప్రయాణించడం ప్రజల కోసం భయంకర అనుభవంగా మారింది. ఎన్నికల సమయంలో మాటలు అభివృద్ధి పేరుతో మాయ మాటలు స్థానిక ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారయ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే, ఇంచార్జులు ఊర్లు ఊర్లు తిరిగి "మేము చేసిన అభివృద్ధి ఇదే ఆ పని మాదే" అంటూ పొగడ్తలు పాడుకున్నా, రోడ్డు లాంటి ప్రాథమిక సదుపాయాన్ని కూడా పునరుద్ధరించలేకపోయారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రయాణికులే కాదు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, అత్యవసర సేవలు అందించే అంబులెన్స్‌లు కూడా ఈ రోడ్డుపై ప్రయాణించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ప్రజలు మండిపాటు "ప్రచారంలోనే అభివృద్ధి నేలమీద పనిలేవే!" ప్రజల వాక్యాల్లో స్పష్టంగా కోపం కనిపిస్తోంది: "రోడ్డు గుంతలను తప్పించే క్రమంలో వాహనాలు ఒకదానినొకటి ఢీకొనడం ఏ రోజైనా జరుగుతుంది." "ఎన్నికలప్పుడు అభివృద్ధి చేశామంటూ చెప్పినవారు, ఇప్పుడు రోడ్డు ఎలా ఉందో చూసేందుకు కూడా రావడం లేదు." "కనీసం మట్టైనా వేయలేదు ఇదేనా ప్రజల పట్ల ప్రేమ?" ప్రతి గ్రామ ప్రజలు ఈ సమస్యను చర్చగా మార్చుకుని, అధికారంలో ఉన్న నాయకుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. కిలోమీటర్లు పొడవునా ప్రమాద జోన్ ఆర్ అండ్ బి శాఖ ఎక్కడ..? ఈ రోడ్డును ఆర్ అండ్ బి శాఖ పర్యవేక్షించాల్సి ఉన్నా, ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతు పనులు ప్రారంభం కాలేదు. రోడ్డులో భారీ గుంతలు ఏర్పడటం వల్ల రెండు చక్రాల వాహనదారులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నారు. పంట సరకులు తీసుకెళ్తున్న ట్రాక్టర్లు, ఆటోలు, లారీలు కూడా నత్తనడకన వెళ్లాల్సి వస్తోంది. తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలు ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రహదారికి మరమ్మతులు చేయాలని, కనీసం తాత్కాలిక


ప్యాచ్ వర్కులు అయినా చేయించాలని కోరుతున్నారు

# వీహాన్ తేజ పుట్టినరోజు సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో కనికరం వీహాన్ తేజ, పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కనికరం రాజు రవళి జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా కుమారుని జన్మదిన వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగభీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న విహాన్ తేజ్ కు జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజలు యువత ప్రతి ఒక్కరు భారత దేశంలో ఆకలి చావులు లేకుండా



నియంత్రణే లక్ష్యంగా మీ మీ గ్రామ స్థాయి పట్టణ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ



రవి, బింగి నరసింహులు ,ఎండి అప్రోచ్ ,ఎండి, యాకూబ్, గునిగంటి నర్సింగరావు ,పల్లె హరీష్ ,గోల్కొండ శ్రీను, కొయ్యడ నాని, అరుణ్, రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు

# గలగండ పంచాయతీ పనులు పారదర్శకంగానే

**సర్పంచ్ లోవిదాస్ నేతృత్వంపై విశ్వాసం వార్డు సభ్యుల లిఖితపూర్వక ప్రకటన**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గలగండ గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ, సర్పంచ్ పూజారి లోవిదాస్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు కలిసి డివిజనల్ పంచాయతీ అధికారి ( డి ఎల్ పి ఓ,) ని మర్యాదపూర్వకంగా కలిసి లిఖితపూర్వక వివరణను అందజేశారు. గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా పారదర్శకంగా, పంచాయతీ నియమావళి ప్రకారం జరిగాయని, ఎలాంటి అవకతవకలు లేవని స్పష్టం చేసిన వార్డు సభ్యులుసర్పంచ్ లోవిదాస్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్ని పనులు నిబంధనలకు అనుగుణంగా అమలయ్యాయని తెలిపారు. ప్రజలు, పదవిదారులు కలిసి ఇచ్చిన ఈ ప్రకటన డీఎల్పీఓ వద్ద అధికారికంగా నమోదైంది. వార్డు సభ్యులు, గ్రామ సంస్థల ఏకగ్రీవ మద్దతు ఈ కార్యక్రమంలో గలగండ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు చిట్టపులి పద్మ, అంబిరి నాయక్ బాబు, కిల్లో అర్జున్, వంతల రాజు బాబు, పోయా కల్యాణ్, కొర్ర సొంబాబు పాల్గొన్నారు. అలాగే "సుసాగ్ చిరుధాన్య చెల్లెల సంఘం" ప్రతినిధులు మర్రిచెట్టు విజయ, గ్రామ పెద్దలు బొజ్జయ్య, శ్రీను తదితరులు హాజరై సర్పంచ్ లోవిదాస్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. "గ్రామ అభివృద్దే మా లక్ష్యం అపోహాలకు తావులేదు" సర్పంచ్ లోవిదాస్ మాట్లాడుతూ "గలగండ పంచాయతీ నిధుల వినియోగంలో ఎలాంటి అక్రమాలు జరగలేదు. ప్రతి పని వార్డు సభ్యుల సమక్షంలో, గ్రామ ప్రజల సూచనలతోనే పూర్తయింది. అపోహాలు, తప్పుడు ప్రచారాలకు మా సమిష్టి సమాధానం ఇదే" అని పేర్కొన్నారు. వార్డు సభ్యులు కూడా గ్రామాభివృద్ధి పేరుతో ఎవరి భావోద్వేగాలు దెబ్బతినకుండా, పంచాయతీ పరిపాలన పైనుంచి క్రిందటి దాకా పారదర్శకతే తమ లక్ష్యమని తెలిపారు. గామ ప్రజల సమైక్యతకు నిదర్శనం



గ్రామ పెద్దలు మాట్లాడుతూ "సర్పంచ్ లోవిదాస్ నిజాయితీగా పని చేస్తున్నారు. బయట పుట్టే ఆరోపణలకు గ్రామంలో ఎలాంటి ఆధారం లేదు. అభివృద్ధి మార్గంలో పంచాయతీ ముందుకు సాగుతోంది" అని హైలైట్ చేశారు. గలగండ పంచాయతీలో అవకతవకలు లేవని సమగ్రంగా, సమిష్టిగా ఇచ్చిన హామీ ఈ సందర్శన ప్రాధాన్యతను మరింత బలపరిచింది. గ్రామ ప్రజల ఐక్యత, ప్రతినిధుల సమన్వయయస్థానిక పరిపాలనలో ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలని అన్ని విధాలా ఆదుకుంటాం

**ఘాట్ రోడ్డు ప్రమాద ప్రమాద బాధితుల్ని మంత్రి సంధ్యారాణి పరామర్శ**

**రాష్ట్ర రవాణా శాఖమంత్రి రాంప్రసాద్ రెడ్డి**

**జరిగిన ఘటనపై విచారం ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందనీ బరోషా**

**మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అధికారులు**

. **సామాన్యుడి అస్త్రం అల్లూరి:** శుక్రవారం అర్ధరాత్రి చింతూరు మారేడుమిల్లీ ఘాట్ రోడ్డు వద్ద దైవ దర్శనాలు చేస్తూ 37మందితో ప్రయాణిస్తున్న బస్సు ప్రమాద వశాత్తూ లోయపడి తొమ్మిది మంది మృతి చెందారు పలువురు గాయాలు పాలై చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఘటనా సమాచారం తెలుసుకున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి , రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముందుగా చింతూరు మారేడుమిల్లీ , ఘాట్ రోడ్డు వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించి అక్కడ నుండి క్షత గాత్రులు చికిత్స పొందుతున్న వారిని మృతి చెందిన తొమ్మిది మంది మృత దేహాలను ఆమె శుక్రవారం స్వయంగా పరిశీలించారు. బాధిత క్షత గాత్రుల్ని ప్రమాద ఘటన వివరాలు తెలుసుకున్నారు. మృతులు కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపం తెలిపి ఘటన తీవ్ర బాధాకరమి



విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటాం చింతూరు మారేడుమిల్లీ ఘాట్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన అన్ని కుటుంబాలను ఆదుకుంటాం అని గిరిజన శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. బాధితులను పారమర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ. గాయపడిన క్షత గాత్రులకి మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని వారు ఏ ఆసుపత్రిలో చికిత్స పొందాలని అనుకుంటే అక్కడ కూడా వారికి మెరుగైన వైద్యం అందిస్తామని ఇందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రమాద ఘటన పై పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని ఆమె తెలిపారు. మంత్రి వెంట అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేశ్ కుమార్ , రాష్ట్ర ఎస్టీకమీషన్ చైర్మన్ సొల్లబోజ్జిరెడ్డి రంపచోడవం ఎమ్మెల్యే శిరీషదేవిరంపచోడవరం ఐటిడిఏ స్మరన్ రాజ్ , చింతూరు ఐటిడిఏ పీఓ శుభం నోక్వాల్ , ఎ ఎస్ ఆర్ జిల్లా ఓ ఎస్ డి పంకజ్ కుమార్ మీనా, చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్,వివిధ శాఖల అధికారులుపలువురు ప్రజా ప్రతినిధులుఉన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

## అమీన్పూర్ లో ఎస్ టి పి ప్లాంటు కోసం నిర్దేశించిన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించిన పటాన్చెరువు ఎమ్మెల్యే



**అస్త్రం 13 డిసెంబర్, అమీన్పూర్.** మెయిన్: అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ప్రతిపాదించిన ఎస్టిపి ప్లాంటును ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ఏర్పాటు చేయబోతున్నట్టు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 993 సర్వేనెంబర్ పరిధిలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు కోసం నిర్దేశించిన స్థలాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే కలుషిత నీటిని శుద్ధి చేసి అమీన్పూర్ చెరువులోకి వదలడం ద్వారా ఆ చెరువులో కాలుష్యం తగ్గించవచ్చు అని ఆయన తెలిపారు .ఈ ప్లాంటు ద్వారా రోజుకి 28 మిలియన్ లీటర్లు శుద్ధి చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

## లొటస్ హాస్పిటల్ డాక్టర్ స్వప్న లింగమూర్తి పెళ్లిరోజు సందర్భంగా ఆలేటి రాజు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం సి హెచ్ ఆసుపత్రి వద్ద అన్నదానం కార్యక్రమం జరిపించారు



**సామాన్యుడి అస్త్రం జనగామ** భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ అనే లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు జనగామ పట్టణానికి చెందిన లొటస్ హాస్పిటల్ డాక్టర్ శ్రీమతి శ్రీ స్వప్న లింగమూర్తి పెళ్లిరోజు సందర్భంగా ఆలేటి రాజు జనగామ మాతా శిశు ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన మాతృమూర్తులకు ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఘనంగా పెళ్లిరోజు వేడుకలు జరిపించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ శ్రీమతి శ్రీ స్వప్న లింగమూర్తి అమ్మ ఫౌండేషన్ టీం తరపున పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని సమాజంలో మనలా జీవిస్తున్న నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు చేయూతనందించి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి బింగి నరసింహులు,ఎండి అప్రోచ్ ఎండి యాకూబ్, పల్లె హరీష్,గునిగంటి నర్సింగరావు, గోల్కొండ శ్రీను, కొయాడీ విశ్వ నాని ,అరుణ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## గట్టగల యాదయ్య మొదటి వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** కి,, శే,, గట్టగల యాదయ్య మొదటి వర్ధంతి సందర్భంగా జనగామలోని అతిధి ఆశ్రమం నందు వారి కుమారుడు గట్టగళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో లింగాల గణపురం మాజీ సర్పంచ్ కీ,, శే,, గట్టగాళ్ల యాదయ్య మొదటి వర్ధంతి సందర్భంగా జనగామలోని అతిథి ఆశ్రమంలోని చిన్నపిల్లలకు అన్నదానం నిర్వహించి వారి మధ్య నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గట్టగళ్ళ పెంటమ్మ నల్ల స్వామి నల్ల సుధీర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## చింతూరు క్రికెట్ లీగ్‌కు మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఆహ్వానించిన అసోసియేషన్ కమిటీ సభ్యులు

**అసోసియేషన్ వారికి క్రికెట్ కిట్లు బహుమతిగా అందించనున్నట్లు మంత్రి వెల్లడి**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** చింతూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13న నిర్వహించనున్న చింతూరు ప్రీమియర్ లీగ్ (సిపిటి టి20) ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా , యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో మంత్రి టోర్నమెంట్ నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. క్రీడల అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు అవకాశాలు కల్పించడంలో సిపిట టి 20 వంటి టోర్నమెంట్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని మంత్రి అభినందించారు. అదే సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి అసోసియేషన్ వారికి క్రికెట్ కిట్లు బహుమతిగా అందించనున్నట్లు ప్రకటించారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సత్వర పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**

**ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్**




**పిజిఆర్ఎస్ కు 127 అర్జీలు సామాన్యుడి అస్త్రం అల్లూరి** : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 127 వినతులు వచ్చాయి. శుక్రవారం ఉదయం ఐటీడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు ఐటీడిఏ కార్యాలయం సమావేశ మందిరం వద్దకు వచ్చిన అర్జీదారులు. ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అధికారి తో పాటు.. పాడేరు ఆర్డివో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు. అర్జీదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి సేవా అభ్యర్ధనకు ప్రతిస్పందన ఎంత సమయం పడుతుందో ఆ గడువు లోపు పూర్తి చేయాలని , త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి ఆదేశించారు. అర్జీదారులు మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని , అర్జీలు నేటికి పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కి కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి ( మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ ) వెబ్సైట్ ను సంప్రదించవచ్చన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని హుకుంపేట మండలం మత పంచాయతీ బొందల మామిడి గ్రామానికి చెందిన తమర్ప . శైలజ , టి . చిలకమ్మ గ్రామంలో బోరు పాడైనందున కొత్త బోరు వేయాలని, కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయనీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు డుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ సాగర గ్రామానికి చెందిన కొర్ర. తౌడమ్మ , సర్పంచ్ , సిహెచ్. నాగేశ్వరరావు పంచాయతీ కి చెందిన ఏడు గ్రామాలు వన బంధ , కుసుమ గూడ , బల్లి గెడ్డ , గద్య గూడ , పొడ్డ గూడ, బల్య గూడ లలో చెక్ డ్యామ్ ల నిర్మాణాలు చేపట్టాలనీ వినతి పత్రం సమర్పించారు పాడేరు మండలం పాడేరు పంచాయతీ పి. గొందూరు గ్రామానికి చెందిన వి. మూర్తి గ్రామంలో లో వోల్టేజి సమస్య ఉందని కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు పెదబయలు మండలం సిరసపల్లి గ్రామాలకి మత్స్య గెడ్డ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలనీ సుసాగ్ చిరు ధాన్యాల చెల్లెళ్ళ సంఘం(ఎఫ్ పి వో ) సభ్యులు కోరారు జి . మాడుగుల మండలం గెమ్మెలి పంచాయతీ భూం బొడ్డు గ్రామానికి చెందిన కొర్ర . చిన్నారి , పుట్టె . కొండమ్మ కుట్టు మిషన్ లో తర్ఫీదు పొందామని ఇతరులకు నేర్పించడానికి భృతి పొందడానికి చేయూతనివ్వాలనీ అర్జీ సమర్పించారు పెదబయలు మండలం లక్ష్మి పేట పంచాయతీ చద్ది మామిడి గ్రామానికి చెందిన వడ్డే.నాగేంద్ర కుమార్ గ్రామంలో సి సి రోడ్ల నిర్మాణం చేపట్టమని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.బి.కె.పరిమళ , జిల్లా విద్యా శాఖాదికారి కె.రామకృష్ణారావు, డిఆర్డిఏ పిడి వి.మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బిఎస్ నంద్, జిల్లా ఖజానా లెక్కల శాఖ అధికారి ఆర్ ప్రసాద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహనరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్ వి. రమణ రావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల అధికారి దేవేంద్రుడు, జిల్లా పంచాయతీ అధికారి కె.పి. చంద్ర శేఖర్ మరియు ఇతర జిల్లా అధికారులు, పలు మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు పరామర్శ

**సామాన్యుడి అస్త్రం అల్లూరి** : లిచింతూరు మండలంలోని ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన 9 మంది మృతుల కుటుంబాలను, గాయపడ్డ క్షతగాత్రులను ముగ్గురు రాష్ట్ర మంత్రులు పరామర్శించారు. రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపుడి అనిత, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యరాణి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిలతో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శీరిషాదేవిలు చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాద ఘటనస్థలాన్ని సందర్శించి పరిశీలించడంతో పాటు చింతూరు సీహెచ్సీలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను, గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందిలి బస్సు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండటంతో పాటు ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రులు పేర్కొన్నారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంధిని వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఆసుపత్రిలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఇతర వైద్యశాలలో వైద్యం అందించేందుకు సిద్దంగా ఉందన్నారు. మృతదేహాలను స్వస్థలాలకు చేర్చడంతో పాటు క్షతగాత్రులను భద్రంగా ఇళ్ళకు చేర్చడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలు పర్యవేక్షణలో వారి వారి స్వస్థలాకు పంపేందకు ఏర్పాట్లు చేస్తున్నామని చిత్తూరు జిల్లా కేంద్రానికి వెళ్ళిన తరువాత అక్కడ నుండి వారి స్వగ్రామాలకు పంపించడానికి చిత్తూరు జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 7 లక్షల ఏక్స్గ్రేషియా చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర ప్రమాదంలో మృతి చెందిన



కుటుంబాలతో పాటు గాయపడ్డ క్షతగాత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏక్స్గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర హెూంమంత్రి వంగలపుడి అనిత తెలిపారు. మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాష్ట్రం ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు మొత్తం రూ. 7 లక్షలు ఒక్కొక్క మృతుని కుటుంబానికి ఏక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. అదే విధంగా తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులకు ప్రభుత్వం రూ. 2 లక్షలు, స్వల్పంగా గాయపడ్డ క్షతగాత్రులకు రూ. 50 వేలు ఏక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు.

# జ్ఞానసాగర్ వృత్తి విద్యా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం వైభవంగా ముగింపు

**సామాజిక సేవలో యువత ముందడుగు మఠం**

**గ్రామంలో విశేష స్పందన**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి** : హుకుంపేట మండలంలోని జ్ఞానసాగర్ వృత్తి విద్యా కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం శుక్రవారం మఠం పంచాయతీ గ్రామంలో ముగింపు సమావేశంతో సందర్శకులను ఆకట్టుకుంటూ ముగిసింది. శిబిరం విజయవంతంగా పూర్తవ్వడంపై కళాశాల కరస్పాండెంట్ కేదార్ గౌరీ పత్రికా ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలకు విద్యార్థుల అధిక స్పందన డిసెంబర్ 8 నుండి 12 వరకు జరిగిన ఈ శిబిరంలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. గ్రామ పరిసరాల పరిశుభ్రతకు సంబంధించిన శుభ్రత డ్రైవ్, ఆరోగ్య అవగాహన, పాఠశాలల సందర్శన వంటి సామాజిక కార్యక్రమాలతోపాటు విద్యార్థుల్లో ప్రతిభా వెలికితీత కోసం క్విజ్, చిత్రలేఖనం, జాతీయ బృందగాన పోటీలను నిర్వహించారు. విజేతలకు మఠం సర్పంచ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.'సేవే మనసుకు శాంతి' సర్పంచ్ శాంతకుమారి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మఠం సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ,"విద్యార్థులు చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరం. వికసిత భారత్%-%శ్రేష్ఠ భారత్ నినాదాన్ని ఆచరణలో పెట్టే దిశగా మీ సేవ కొనసాగాలి," అని సూచించారు.గ్రామ పెద్దలు కూడా తమ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం ఆనందకరమని అభినందనలు తెలిపారు. పాల్గొన్న ప్రముఖులు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాలతి పట్నా నాయక్, పాడేరు సాయి ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవికిరణ్ పట్నాయక్, వనవాసి మహిళల




ఇన్ఛార్జ్ అచ్చమ్మ, సుభద్రమ్మ, దూరు వీధి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది, బీజేపీ సీనియర్ నేత, మినుములు, గోపాల్ పాత్రుడు,కళాశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం ఈ శిబిరం ద్వారా యువతలో సేవాభావం పెంపొందించే పుణ్యకార్యం జ్ఞానసాగర్ వృత్తి విద్యా కళాశాల విజయవంతంగా నిర్వహించిందని స్థానికులు అభినందించారు.

# నిడదవోలు మదనగోపాల స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారశీ

**సామాన్యుడి అస్త్రం నిడదవోలు** : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో వేంచేసియున్న శ్రీ మదనగోపాల స్వామి దేవస్థాన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షునిగా తీర్థాల బాల రామచంద్రరావునీ నియమించారు. కమిటీ సభ్యులుగా కూచర్లపాటి సూర్యకాంతం, శీలబోయిన సత్యవేణి, కొమ్మోజు స్వరూపరాణి, నేదునూరి రమేష్ కుమార్, సర్వసిది రామారావు, నెమల్ల నాగమణి, చామంతి శ్రీను, వట్టిగల్ల ఆదిశేషు మరియు బోర్డు సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తాడేపల్లిగూడెం తనిఖీదారులు లక్ష్మీనరసింహారావు) ధర్మకర్తల మండలి వారిచే ప్రమాణస్వీకార మహెూత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిధులు సేకరించి ఆలయ అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి ఈ.ఓ.నామా సూర్య ప్రకాశరావు ,ఆలయ ప్రధాన అర్చకులు గోవర్ధన ప్రసాద్ (బుజ్జి) నిడదవోలు పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు నిడదవోలు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు



మోర్తా ప్రమోద్ కుమార్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీపీ పర్యవేక్షణలో ప్రశాంతంగా తొలి విడత పోలింగ్.



**సామాన్యుడి అస్త్రం జనగామ** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు నిన్న జనగాం జిల్లాలో పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. జనగాం జిల్లా కేంద్రంతో పాటు లింగాల ఘన్పూర్, చిల్పూరు, జఫర్ఘడ్, స్టేషన్ఘన్పూర్, రఘునాథపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారు. పోలింగ్ భద్రతా ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్ర నాయక్ స్వయంగా పర్యవేక్షించారు. రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. మండలాలవ్యాప్తంగా చెక్పోస్టుల్లో నకాబంది, వాహనాలపై కఠిన తనిఖీలు నిర్వహించడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. పోలింగ్ వ్యవస్థను కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన వెబ్కాస్టింగ్ రూమ్ నుంచి జనగాం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నిశితంగా పర్యవేక్షించారు. అధికారులు సమన్వయంతో పనిచేయడంతో తొలి విడత పోలింగ్ ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిసిందని తెలిపారు.

## వాస్తు గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా కేంద్రంలోని ఆంధ్ర బ్యాంక్ వద్దగల వాస్తు గణపతి దేవాలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అయ్యగారు రాఘవేంద్ర శర్మ. ఈ పూజా కార్యక్రమంలో ప్రముఖ ఆర్తి వ్యాపారవేత్త శివుడు సేటు మరియు,గురుస్వామి మల్లికార్జున్, జనగామ జిల్లా హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు చుంచు శ్రీకాంత్ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. వినాయక పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది.

## ఉంగరం మెరుపు రాచపల్లిలో అశోక్ గెలుపు ఖాయం!

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** గ్రామం అభివృద్ధికి అశోక్ట్ సరైన నాయకుడు ప్రజల ఏకాభిప్రాయం రాచపల్లి, ఇల్లంతకుంట మండలం: రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో రాచపల్లి సర్పంచ్ పదవికి టీఆర్ఎస్ బలపరిచిన అశోక్ భారీ మెజారిటీతో గెలుపొందే చిత్రణ స్పష్టమవుతోంది. గ్రామంలోని మొత్తం 2,300 మంది ఓటర్లలో దాదాపు ప్రతి వర్గం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నదని స్థానిక నేతలు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి బాటలో అశోక్ నాయకత్వం ఫలించింది



ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రాచపల్లి అభివృద్ధిని వేగవంతం చేయగల నాయకుడిగా అశోక్ అవతరిస్తున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. గ్రామంలో పలు మౌలిక సదుపాయాల పనుల్లో, సేవా కార్యక్రమాల్లో అశోక్ ముందుండి పనిచేయడం ప్రజల్లో ఆయనపై విశ్వాసాన్ని పెంచింది. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండ పార్టీ రాజకీయాలు పక్కన పెట్టి ఎవరికి ఏ సమస్య ఉన్నా సహాయం చేసేందుకు ముందుకొచ్చే వ్యక్తిగా అశోక్ను గ్రామస్తులు అభివర్ణిస్తున్నారు. నీటి సరఫరా, రహదారి పనులు, విద్యుత్ సమస్యలు, అనాథలకు సాయం, యువత అభివృద్ధికి కార్యక్రమాలుఈ అన్ని రంగాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించడం ప్రజాభిమానాన్ని ఆయన వైపు తీసుకువచ్చింది. యువత మహిళల సమగ్ర మద్దతు గ్రామ యువత అశోక్ తరఫున ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా, బూత్ స్థాయి కార్యక్రమాలు, చిన్న సమావేశాల్లో యువత ఉత్సాహం ప్రత్యేకంగా కనిపిస్తోంది. మహిళలు కూడా అశోక్ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. గ్రామంలో మహిళా సంఘాలకు అందించిన సహాయం, శుద్ధి నీటి సమస్య పరిష్కార ప్రయత్నాలు, కమ్యూనిటీ సేవల కోసం చేసిన కృషి మహిళలలో మంచి గుర్తింపు తెచ్చాయి. ఎన్నికల సందడి టీఆర్ఎస్ నేతల్లో ఆనందం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాచపల్లి గ్రామం మొత్తం పండుగలా మారింది. అశోక్కు ప్రజాభిమానం పెరుగుతుండటంతో మద్దతుదారులు ఇప్పటికే విజయోత్సాహంలో మునిగిపోయారు. "ఈసారి అశోక్ గెలుపు అట్టే ఖాయం. గ్రామ అభివృద్ధి కోసం అశోక్ తప్ప మరెవరు సరిపోరు" అని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రాచపల్లి అభివృద్ధి కొత్త దిశలో అశోక్ సర్పంచ్గా వస్తే గ్రామంలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, విద్యా అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక అంశాలలో మార్పు వస్తుందని గ్రామస్తులు భావిస్తున్నారు. ప్రజల్లో కొనసాగుతున్న ఈ విశ్వాసమే అశోక్ విజయానికి బలమైన సంకేతమని నేతలు చెబుతున్నారు.

# సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది





**రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా**

**బిజే ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను అరెస్టు**

**హైదరాబాద్ :** సింగరేణి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఇది ముమ్మాటికీ ఆర్థిక నేరమే నన్నారు. డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ? ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారని హెచ్చరించారు. సీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ.100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమే మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనమేంటో సీఎం చెప్పాలి. అంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటని ప్రశ్నించారు. మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. సింగరేణి, పర్యాటక, క్రీడల శాఖల నుంచి నిధులను మెస్సీ టూర్ కు మళ్లించినట్టు సమాచారం. ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో ఈ మూడు శాఖలకు కలిగే ప్రయోజనమేంటి దేశంలోనే అత్యుత్తమ పది క్రికెట్ గ్రౌండ్లలో ఒకటైన ఉప్పల్ స్టేడియానికి ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ తో తూట్లు పొడుస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్ కోసం ఉప్పల్ క్రికెట్ గ్రౌండును ఫుట్ బాల్ గ్రౌండుగా మార్చాలి. మ్యాచ్ ముగిసాక మళ్లీ దాన్ని క్రికెట్ గ్రౌండుగా మార్చాలి. దీని కోసం రూ.10 కోట్ల వరకు ఖర్చు కావచ్చుట. మరి ఇదంతా దుబారా కాదా, దీని వల్ల ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ నాణ్యత దెబ్బతినదా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సింగరేణి శాఖను సీఎం రేవంత్ టీమ్ కు స్పాన్సరుగా ఉండడానికి ఎందుకు అంగీకరించారో చెప్పాలని డిమాండ్ చేసారు.. సీఎం రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తిగా సరెండర్ అయ్యారు. భట్టి ఆర్థిక శాఖ బిల్లుల క్లియరెన్సుకు 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నా సీఎం పట్టించుకోవడం లేదు. అందుకే ఇపుడు సీఎం రేవంత్ ఫుట్ బాల్ సరదా కోసం డిప్యూటీ సీఎం తన సింగరేణి శాఖ ద్వారా పూర్తిగా సహకరిస్తున్నారు రేవంత్ రెడ్డి కాలేజీ రోజుల్లో ఫుట్ బాల్ ఆడేవారట. అప్పటి సరదా తీర్చుకోవడం కోసం ఇపుడు మెస్సీతో రాష్ట్ర ప్రభుత్వ సొమ్ముతో ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడుతున్నారు. ఒక గంటన్నర మ్యాచ్ కోసం సీఎం ముందుగా ప్రాక్టీస్ చేసుకోవడానికి మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఏకంగా ఫుట్ బాల్ గ్రౌండును ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.ఐదు కోట్లు ఖర్చు చేశారు. ఎవడబ్బ సొమ్మని సీఎం రేవంత్ రెడ్డి తన సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. రూ.వంద కోట్ల ప్రజాధనంతో నీ ఫుట్ బాల్ సరదా తీర్చుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ... ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారు. గుర్తుంచుకో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో భాగంగానే ఈ ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ అని సిగ్గులేకుండా చెప్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, ఈ ఫుట్ బాల్ మ్యాచ్ తో తెలంగాణ ఎలా రైజింగ్ అవుతుందో చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ జరిగింది డిసెంబరు 8,9 తేదీల్లో. ఆ సమ్మిట్ ముగిసిన నాలుగు రోజులకు ఈ ఫుట్ బాల్ మ్యాచ్ నిర్విహిస్తూ, ఈ మ్యాచ్ సమ్మిట్ లో భాగమని చెప్పేందుకు మంత్రులకు సిగ్గుండాలన్నారు. అసలు గ్లోబల్ సమ్మిట్ ప్లానింగులో ఈ ఫుట్ బాల్ మ్యాచ్ లేనే లేదు. అసలు రేవంత్ సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న విషయం ఈ ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీకి తెలుసా కేరళ ప్రభుత్వం ఫుట్ బాల్ ఎగ్జిబిషన్ మ్యాచ్ నిర్వహించడం తమ వల్ల కాదని నిరాకరిస్తే, మెస్సీ ఇండియా టూర్ ను ప్లాన్ చేసిన ఈవెంట్ ఆర్గనైజేషన్ సీఎం రేవంత్ రెడ్డిని ముంబైలో కలిసి తెలంగాణలో నిర్వహించాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే మనవరాలి పెళ్లి కోసం సీఎం రేవంత్ రెడ్డి అక్టోబరు 31న ముంబై వెళ్లినపుడు అక్కడ ఫుట్ బాల్ మ్యాచ్ ఈవెంట్ ఆర్గనైజర్లు కలిశారు. అంటే హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ పెట్టాలనేది నెల రోజుల క్రితం డిసైడ్ అయింది. కానీ గ్లోబల్ సమ్మిట్ మూడు నెలల క్రితం డిసైడ్ అయింది. మరి వాస్తవాలు ఇలా ఉంటే సీఎం, మంతులు గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా ఫుట్ బాల్ మ్యాచ్ అనడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ తన సరదా కోసం ఫుట్ బాల్ ఆడుకునేట్టయితే, అందుకు స్పాన్సర్లను చూసుకోవాలి. కానీ సర్కార్ సొమ్ముతో ఫుట్ బాల్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమే. బీఆర్ఎస్ సర్కార్ ఈ కార్ రేసింగ్ ఈవెంట్ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందంటున్న రేవంత్ సర్కార్ ... మరి ఇపుడు ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడం ప్రజాధనం దుర్వినియోగం కాదా. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి శిక్షార్హుడు కాదా ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## పంచాయతీ ఎన్నికల్లో భీమదేవరపల్లి,ఎలకతుర్తి మండలాల

# సర్పంచ్‌లకు అభినందించిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్ :** సర్పంచ్ లుగా గెలిపించిన గ్రామాల అభివృద్ధికి ఐక్యంగా పని చేయాలని సూచించిన మంత్రి పొన్నం ప్రభాకర్.గ్రామాల అభివృద్ధికి అండగా ఉంటాం. గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తామన్న మంత్రి.అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.తెలంగాణ గ్రామ పంచాయతీ మొదటి దశ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలో పోలింగ్ జరిగింది.గెలిచిన సర్పంచ్ లకు ఉప సర్పంచ్ లకు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు.గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలిప్రజల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికీ తీసుకొచ్చి పరిష్కారం చేసుకోవాలి.ప్రజా పాలన ప్రభుత్వం లో గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు మొదటి దశలో మంజూరు చేసింది.రెండవ దశ త్వరలోనే ప్రారంభం అవుతాయి200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇంకా ఎవరికైనా రాకపోతే అర్హులకు ఉచిత విద్యుత్ ఇచ్చేలా చేయాలి.అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు ఇస్తున్నాం కొత్తగా పేర్లు కూడా చేర్చాం ఇది నిరంతర ప్రక్రియనూతన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలి.సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాంమన నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శంగా స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశాం.భీమదేవరపల్లి లో 15 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.ఎలకతుర్తి లో 11 గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది.సర్పంచ్ లు పార్టీలకు అతీతంగా గెలిచినప్పటికీ ఆయా పార్టీలనా నియోజకవర్గం లో 173 గ్రామ పంచాయతీ లకు 16 ఏకగ్రీవంగా గెలిచాడు.14 తారీకు చిగురు మామిడి ఎన్నికలు ఉన్నాయి17 హుస్నాబాద్, కోహెడ అక్కన్న పేట,సైదాపూర్ మండల ఎన్నికలు జరుగుతాయి.మీ అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుంది.మిగిలిన మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండిముఖ్యమంత్రి కేబినెట్ మంత్రులు అహర్నిశలు కష్టపడుతున్నాం.నా తరుపున మీకు లేఖలు పంపించడం జరిగింది అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది అన్ని రంగాల్లో నెంబర్ ఉండేలా కృషి చేస్తున్నాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసుకొని ఈ ప్రాంతానికి నీళ్ళు అందిస్తాం.వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తాంనూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మేము కలిసి గ్రామాల అభివృద్ధికి పని చేస్తాం.నా నియోజకవర్గంలో ఉన్న 173 మంది సర్పంచ్ లకు పంచాయితీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ప్లాన్ ఆఫ్ యాక్షన్ పై శిక్షణ ఉంటుంది.శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు కేటాయించండిదానికి సంబంధించిన నివేదిక తయారు చేయాలని వైస్ చాన్సలర్ ను కోరుతున్నజిల్లా మంత్రులం కలిసి ముఖ్యమంత్రి కోరుతాం.

# రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు

## అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ




**సిద్దిపేట :** రెండవ గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రక్రియలో భాగంగా అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఆధ్వర్యంలో నిర్వహించారు జిల్లాలోని అక్బర్పేట్ భూంపల్లి, బెజ్జంకి, చిన్నకోదూరు దుబ్బాక, మిర్దొడ్డి, నంగునూరు, నారాయణరావుపేట్, సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్ మరియు తొగుట 10 మండలాలలో 182 గ్రామాల్లో 1644 వార్డులకు సంబంధించి ప్రిసెండింగ్ అధికారులు 1973 మరియు అదనపు ప్రిసెండింగ్ అధికారులు 2436 మొత్తం 4409 అధికారులకు 1644 పోలింగ్ స్టేషన్ గాను ర్యాండమైజేషన్ ప్రక్రియ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో రెండవ విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయితీ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుతంగా, నిబంధనలకు లోబడి, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ కూడా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ర్యాండమైజేషన్ అనంతరం పిఓ, ఓపిఓలకు కేటాయింపులు తుది జాబితాల రూపంలో సంబంధిత శాఖలకు పంపిణీ చేయబడినట్లు అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ గూర్చి శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఈ డి ఎం ఆనంద్ వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా రాస పాపిటి రాజు పునర్నియామకం

**పార్టీ బలోపేతానికి హోహర్నిశలు కృషి చేస్తానని ప్రతిజ్ఞ**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా అధ్యక్షుడిగా రాస పాపిటి రాజుకు మరోసారి అవకాశం లభించింది. రెండవసారి పునర్నియామక ఉత్తర్వులు బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ జారీ చేయడంతో జిల్లా బీజేపీ వర్గాల్లో ఆనందం నెలకొంది. అనంతరం జిల్లా బీజేపీ అధ్యక్షురాలు మఠం శాంతకుమారి చేతుల మీదుగా రాస పాపిటి రాజుకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాస పాపిటి రాజు మీడియాతో మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా, జిల్లాధ్యక్షురాలు మఠం శాంతకుమారి, రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, అలాగే రాష్ట్ర జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. “నాపై ఉంచిన విశ్వాసానికి తగ్గట్టుగా పార్టీ బలోపేతానికి పగలు రాత్రులు శ్రమిస్తాను. కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు బీజేపీ ఎల్లప్పుడూ సముచిత గౌరవం, స్థానం కల్పించే పార్టీ. అదే మన బలం” అని రాస పాపిటి రాజు స్పష్టం చేశారు. మరోసారి పదవి లభించడం తనపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజల్లో బీజేపీ ఆలోచనలను విస్తృతంగా విప్పి చెబుతానని చెప్పారు. జిల్లా అభివృద్ధి, పార్టీ విస్తరణఇరుపైపులా సమాన దృష్టి పార్టీ సిద్ధాంతాలు గ్రామాలతో పాటు మైనారిటీ వర్గాల మధ్య మరింత బలంగా చొచ్చుకుపోయేలా చర్యలు తీసుకుంటానని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతానని ఆయన వెల్లడించారు. రాస పాపిటి రాజు పునర్నియామకంతో జిల్లా బీజేపీ మైనారిటీ మోర్చా కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

## పంచాయతీ ఎన్నికల ఫేజ్ 1 ఫలితాల్లో బిజెపికి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి ధన్యవాదాలు

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

**హైదరాబాద్ :** పంచాయతీ ఎన్నికల ఫేజ్1 ఫలితాల్లో భారతీయ జనతా పార్టీకి గ్రామీణ ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి హృదయపూర్వక ధన్యవాదాలు. బిజెపి మంచి విజయం సాధించడం? గ్రామాల్లో పార్టీ క్రమేణా బలోపేతం అవుతోందని, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధికి కట్టుబడి ఉంది.గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మార్పులు– కొత్త రోడ్లు, వీధి దీపాలు, స్మశానవాటికలు, రైతు వేదికలు, పేదల కోసం ఉచిత బియ్యం, పక్కా ఇండ్లు, మరుగుదొడ్లు, ఉజ్వలా గ్యాస్ కనెక్షన్లు, మహిళ సంఘాలకు రుణాలు, యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి హామీ నిధులు, తాగునీరు, ఆరోగ్య భద్రత, పిఎం కిసాన్ వంటి పథకాలు – గ్రామీణ జీవనాన్ని గణనీయంగా మార్చుతున్నాయి. ఈ అభివృద్ధి పట్ల ఉన్న ప్రజల నమ్మకమే బిజెపికి వచ్చిన ఈ విజయానికి కారణం.ఇంకా మిగిలిన స్థానిక సంస్థల ఫేజ్?2, ఫేజ్?3 ఎన్నికల్లో బిజెపి మరింత బలంగా పోటీ చేస్తుంది. బిజెపి కార్యకర్తలందరికీ విజ్ఞప్తి– ప్రజల్లోకి వెళ్లండి, గ్రామాల్లో కేంద్రం చేస్తున్న అభివృద్ధిని వివరించండి, బిజెపిని మరింత బలపరచండి. గ్రామాల అభివృద్ధి కోసం? గ్రామ భవిష్యత్తు కోసం? మిగిలిన రెండు దశల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపిని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేసారు.

## వనపర్తి జిల్లా నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలకు పోలీసు కట్టుదిట్టమైన బందోబస్తు

**వనపర్తి :** వనపర్తి -4 ఆత్మకూరు-1 మొత్తం 5 కేంద్రాల్లో 1340 మంది అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష పరీక్షా కేంద్రాల వద్ద 163 ఃఔూ సెక్షన్ అమలు వనపర్తి జిల్లాలో డిసెంబర్ 13, 2025 (శనివారం) రోజున జరగనున్న జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ?2026 కోసం వనపర్తి జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1340 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, అన్నారు.ఈ పరీక్షలు ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్షలు నిర్వహి స్తారని ప్రశాంతంగా జరిగేలా సంబందిత పోలీసుఅధికారులకు భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. జిల్లాలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసుశాఖ సమగ్ర భద్రత ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీసు బందోబస్తు సిబ్బంది విధుల్లో ఉంటారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు స్వయంగా పర్యవేక్షిస్తారు. ప్రజలు పోలీసులకు సహకరించాలి, విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్ష రాయాలని ఎస్పీ అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 13-12-2025 ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు 163 ఃఔూ.( సెక్షన్ 144) సెక్షన్ అమల్లో ఉంటుంది పరీక్ష కేంద్రాలకు 500 మీటర్లు పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రజలు గుమిగూడ వద్దని ఆమె సూచించారు.

## రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం సెక్రటేరియట్ ముట్టడిస్తా..

**రేవంత్ పాలనలో రైతాంగం రోడ్డు ఎక్కింది.గ్రామ గ్రామాన మన అభివృద్ధి మాత్రమే ఉంది.**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి :** రెండవ విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా వనపర్తి మండలం కాసింనగర్, నాగమ్మ తండా,కేంద్రీయ తండా గ్రామాల బి.ఆర్.ఎస్ అభ్యర్థులు రెవెల్లి.రాములు, గోవిందు నాయక్ శక్రునాయక్ తరపున విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈప్రాంత సాగు నీటి కోసం 50కోట్లు మంజూరి చేయించి “రామన్న గట్టు రిజర్వాయర్”నిర్మాణం కోసం పూనుకున్నాం అని దురదృష్టం ప్రభుత్వం అధికారం కోల్పోవడం వల్ల ముందుకు సాగలేదని ఈ ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణం నిర్లక్ష్యం చేస్తుందని అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టకపోతే ప్రజలతో కలసి సెక్రటేరియట్ ముట్టడిస్తా అని హెచ్చరించారు. ఏనాడైనా కె.సి.ఆర్ హయాములో యూరియా కోసం రైతులు రోడ్డు ఎక్కినారా కానీ నేటి ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు రోడ్డు పాలైనారని,కరెంట్ కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారని,మద్దతు ధర,బోనస్ లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇన్ని కష్టాలు అనుభవించి కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రేవంత్ రెడ్డి మేము ఎన్ని తప్పులు చేసిన ప్రజలు మాకు మద్దతు ఇచ్చారని సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపు ఇచ్చారు. గ్రామ పంచాయతీలను రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేశారని ఆరోపించారు. గట్టు యాదవ్,రమేష్ గౌడ్,విజయ్ కుమార్,వేణు గోపాల్, ్, అలీమ్, నవాజ్ శిరువాటి. శంకర్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం ఈ కూరగాయల్ని తినొచ్చా?




చలికాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సీజన్‌లో శరీరం నెమ్మదిగా పనిచేస్తుంది. అనారోగ్య సమస్యలు త్వరగా దరిచేరుతాయి. కాబట్టి, మనం తినే కూరగాయల ఎంపిక చాలా ముఖ్యం. చలికాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సీజన్‌లో శరీరం నెమ్మదిగా పనిచేస్తుంది. అనారోగ్య సమస్యలు త్వరగా దరిచేరుతాయి. కాబట్టి, మనం తినే కూరగాయల ఎంపిక చాలా ముఖ్యం. కొన్ని కూరగాయలు శరీరానికి వేడిని అందించి రోగనిరోధక శక్తిని పెంచితే, మరికొన్ని కఫం, జలుబు వంటి సమస్యలను పెంచుతాయి. చలికాలంలో ఏవి అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. వేటిని తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. చలికాలంలో ఏ కూరగాయలు తినాలి, ఏవి తినకూడదు. చలికాలంలో ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. పాలకూర, మెంతికూర, బచ్చలికూర, చుక్కకూర వంటి ఆకుకూరల్లో విటమిన్ ఎ, సి, కె, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ముఖ్యంగా పాలకూరలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ శరీరాన్ని లోపల నుంచి వేడిగా ఉంచడంలో సహాయపడతాయి. క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి వంటి రూట్ వెజిటెబుల్స్ చలికాలానికి సరైన ఎంపిక అని చెప్పవచ్చు. ఇవి భూమిలో పెరుగుతాయి కాబట్టి సహజంగానే వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఈ కూరగాయలు శరీరానికి లోపల నుంచి వేడిని అందిస్తాయి. క్యారెట్, బీట్‌రూట్‌లో ఉండే బీటా-కెరోటిన్, ఐరన్ రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ఉత్తమం. కాలీఫ్లవర్, బ్రోకలీ, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ వెజిటెబుల్స్ కూడా చలికాలంలో శరీరానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి వేడిని ఇవ్వడంతో పాటు, దేహంలోని టాక్సిన్లను బయటకు పంపుతాయి. విటమిన్ సి చలికాలంలో వచ్చే సాధారణ జలుబు, దగ్గు వంటి సమస్యలను నియంత్రిస్తుంది. దొండకాయ, బెండకాయ వంటివి కూడా తేలికగా జీర్ణమవుతాయి కాబట్టి ఈ సీజన్‌లో తీసుకోవచ్చు. చలికాలంలో కఫం, జలుబు సమస్యలు పెరగకుండా ఉండాలంటే శరీరంలో చలిని పెంచే కొన్ని కూరగాయలకు దూరంగా ఉండటం మంచిది. దోసకాయ, బీరకాయ, కాకరకాయ వంటి కూరగాయల్లో అధికంగా నీరు ఉంటుంది. వీటిని ఉదయం లేదా రాత్రి తీసుకుంటే కఫం, జలుబు సమస్యలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే ఇవి శరీరంలో చలిని పెంచుతాయి. అలాగే, టమాటను కూడా చలికాలంలో మితంగా తీసుకోవాలి. ఇది కొందరికి కడుపు సంబంధిత సమస్యలను తీసుకురావచ్చు.

## రోజూ జామకాయ తింటే ఏమవుతుంది?



ఏడాది పొడవునా లభించే పండ్లలో జామకాయ ఒకటి.. జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్ సీ, అధిక ఫైబర్‌తోపాటు.. ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ పండు అంటే.. సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం. ఏడాది పొడవునా లభించే పండ్లలో జామకాయ ఒకటి.. జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్ సీ, అధిక ఫైబర్‌తో పాటు.. ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ పండు అంటే.. సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం.. అయితే.. ముఖ్యంగా చలికాలంలో జామకాయలు ఎక్కువగా లభిస్తాయి.. ఈ సీజన్‌లో తక్కువ ధరకే జామపండు లభిస్తుంది. పోటిషియంతోపాటు.. అనేక పోషకాలు కలిగిన జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలంటుననారు ఆరోగ్య నిపుణులు.. ముఖ్యంగా ఈ శీతాకాలంలో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: జామకాయల్లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అయి.. పటిష్టంగా మారుతుంది.. ఇది .. సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును శుభ్రపరిచి.. విరేచనం సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. బరువును తగ్గించి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది: జామకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జామపండులోని తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ బరువు తగ్గడంలో సహాయపడతాయి. గుండెకు మేలు చేస్తుంది: జామపండులోని పోషకాలు పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.. లైకోపీన్ ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేసి.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. డయాబెటిస్‌లో మేలు చేస్తుంది: డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు ఎంతో మేలు చేస్తాయి.. ఈ జామకాయ తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది.. అలాగే.. ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. దీనిని రోజు ఒకటి తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ కూడా నియంత్రణలో ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం: జామలోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం కలిగిస్తాయి.. దడు చురుకుదనాన్ని పెంచి.. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుతాయి...

## ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం ఆరోగ్యకరమేనా!



ప్రస్తుత ఉరుకులుపరుగుల జీవితంలో ప్రెషర్ కుక్కర్ అనేది ప్రతి కిచెన్‌లో ఒక ముఖ్యమైన పాత్రగా మారిపోయింది. తక్కువ సమయంలో, తక్కువ గ్యాస్?తో ఆహారాన్ని త్వరగా వండడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రస్తుత ఉరుకులుపరుగుల జీవితంలో ప్రెషర్ కుక్కర్ అనేది ప్రతి కిచెన్‌లో ఒక ముఖ్యమైన పాత్రగా మారిపోయింది. తక్కువ సమయంలో, తక్కువ గ్యాస్?తో ఆహారాన్ని త్వరగా వండడానికి ఇది ఉపయోగపడుతుంది. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందా? పోషకాలు నశిస్తాయా? అనే ప్రశ్నలు తరచుగా వినపడుతూనే ఉంటాయి. సంప్రదాయ వంట పద్ధతుల్లో పోషకాలు బయటకు పోతాయి. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం వల్ల పోషకాలు పూర్తిగా నశించవని నిపుణులు చెబుతున్నారు. ప్రెషర్ కుక్కర్ గాలి చొరబడకుండా, తక్కువ నీటితో పనిచేస్తుంది. దీనివల్ల వంట సమయం తగ్గుతుంది. తక్కువ సమయం ఉడికించడం వల్ల విటమిన్ సి, ఫోలేట్ వంటి సున్నితమైన విటమిన్లు కొంతవరకు మాత్రమే నష్టపోతాయి, ఇది సాధారణ ఉడికించడం కంటే మెరుగైన ఫలితం. అయినప్పటికీ, అధిక ఉష్ణోగ్రత, పీడనం కారణంగా కొన్ని రకాల పోషకాలు ముఖ్యంగా బీన్స్, పప్పుధాన్యాలలో మార్పు చెందే అవకాశం ఉంది. ప్రెషర్ కుక్కర్‌లో అధిక వేడి వద్ద బంగాళదుంపలు, బియ్యం వంటి స్టార్చ్ లేదా పిండి పదార్థాలను వండినప్పుడు అవి అక్రిలమైడ్ వంటి హానికరమైన రసాయన సమ్మేళనాలను ఉత్పత్తి చేయవచ్చని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ రసాయనాలు పెద్ద మొత్తంలో తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. పప్పుధాన్యాలు, చిక్కుళ్ళు ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు, వాటిలో ఉండే లెక్టిన్స్ వంటి యాంటీ-న్యూట్రియంట్స్‌ను పూర్తిగా తొలగించకుండానే జీర్ణం చేయవలసి వస్తుంది. దీనివల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు వచ్చి, గట్ హెల్త్ దెబ్బతినే అవకాశం ఉంది. అంతేకాదు, తక్కువ నాణ్యత గల అల్యూమినియం ప్రెషర్ కుక్కర్‌లను ఉపయోగిస్తే, అధిక వేడి వద్ద ఆ లోహం ఆహారంలో కలిసే ప్రమాదం ఉంది. అందుకే, ఫుడ్-గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్ కుక్కర్‌లను ఉపయోగించడం ఉత్తమం. ప్రెషర్ కుక్కర్ అనేది సమయాన్ని ఆదా చేసే ఒక సౌకర్యవంతమైన సాధనం. సరైన జాగ్రత్తలు తీసుకుని వండిన ఆహారాన్ని తినడం వల్ల పెద్దగా సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ప్రతిరోజూ ప్రెషర్ కుక్కర్‌పై మాత్రమే ఆధారపడకుండా, సంప్రదాయ వంట పద్ధతులను కూడా అనుసరించడం ఆరోగ్యానికి మరింత మేలు.

## నాన్ వెజ్ మానేస్తున్నారా?



మీరు మాంసాహారం మానేయాలని ఆలోచిస్తున్నారా? ప్రముఖ డయాబెటాలజిస్ట్ ప్రకారం, ఈ నిర్ణయం ఆరోగ్యకరమైన పేగులకు, మెరుగైన గుండె సంబంధిత జీవక్రియ ఆరోగ్యానికి దారి తీస్తుంది. శాకాహారం.. జీర్ణవ్యవస్థలో ఎలాంటి మార్పులు తెస్తుంది, పీచు పదార్థాలు పెరిగితే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. మాంసాన్ని పూర్తిగా దూరం చేస్తే మీ పేగుల్లో నిజంగా ఏం జరుగుతుంది? చాలా మంది దీనిని కేవలం డైట్ మార్పు అనుకుంటారు కానీ, ఇది మీ జీర్ణవ్యవస్థను, మీ హృదయాన్ని కొత్తగా మార్చేస్తుంది. మంచి బ్యాక్టీరియా పెరగడం, మంటను అదుపు చేసే ప్రత్యేక ఫ్యాటీ యాసిడ్స్ తయారవ్వడం వంటి అద్భుతాలు లోపల జరుగుతాయి. అయితే, సరైన ప్రణాళిక లేకపోతే విటమిన్ బి12 లోపం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మాంసాహారాన్ని వదిలితే ఆరోగ్యకరమైన జీర్ణాశయం, గుండె సంబంధిత ఆరోగ్యం మెరుగుపడతాయి. అపోలో క్లినిక్ డాక్టర్ యశోధ్ కుమార్ రెడ్డి ఈ విషయం చెబుతున్నారు. శాకాహారం జీర్ణవ్యవస్థలో ఎలాంటి మార్పులు తెస్తుందో డాక్టర్ రెడ్డి వివరించారు. శాకాహారం పీచు పదార్థాలు, మొక్కల పోషకాల వినియోగాన్ని సహజంగా పెంచుతుంది. ఇది జీర్ణక్రియ బాగా సాగడానికి, పేగుల ఆరోగ్యం మెరుగుపరచడానికి కీలకం. మొక్కల ఆధారిత ఆహారం ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధిని ప్రోత్సహిస్తుంది. జీర్ణాశయంలో స్థిరమైన సూక్ష్మజీవుల సమతుల్యతను కాపాడుతుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలలో ఉన్న పీచు పదార్థాలను బైఫిడోబాక్టీరియా, లాక్టోబాసిల్లి వంటి ఆరోగ్యకరమైన సూక్ష్మజీవులు తింటాయి. అలా అవి షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ తయారు చేస్తాయి. ఈ ఎస్.సి.ఎఫ్.ఏలు పేగులలో మంటను గణనీయంగా తగ్గిస్తాయి. పేగు గోడ చుట్టూ రక్షణ కవచం తయారు చేస్తాయి. పీచు పదార్థం పెరగడం వల్ల మలవిసర్జన క్రమంగా జరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. మొక్కల ఆహారాలలో అధికంగా ఉండే పాలీఫెనాల్స్ పేగుల్లో హానికరమైన బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. కడుపు ఉబ్బరం తగ్గుతుంది.



## అఖండ-2పై నెగెటివిటీ నిజమే: రామ్ ఆచంట

వాయిదాలను దాటుకోని అఖండ2: తాండవం థియేటర్స్‌లోకి వచ్చేసింది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిని ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలీ మల్హోత్ర, కబీర్ దుహాన్ సింగ్, శ్వాస్థ ఛటర్జీ, రాన్సన్ విన్సెంట్, అచ్యుత్‌కుమార్ తదితరులు నటించారు. ఎం తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట భారీ బడ్జెట్‌తో నిర్మించారు. అయితే, తాజాగా ఈ మూవీ రివ్యూలు, ఫలితంపై వారు రియాక్ట్ అయ్యారు. అఖండ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందని నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట పేర్కొన్నారు. బుక్‌మైషోలో కూడా గంటకు 25వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోతున్నాయన్నారు. హిందీ బెల్ట్‌లో సుమారు 800 థియేటర్స్‌లలో విడుదల చేశామన్నారు. అక్కడ కూడా మంచి టాక్ వచ్చిందన్నారు. అయితే, టాలీవుడ్‌లో వచ్చే రివ్యూలను తాము తప్పు పట్టడం లేదన్నారు. ఒక సినిమా రివ్యూ విషయంలో ఎవరి ఒపీనియన్ వారికి ఉండటంలో తప్పులేదన్నారు. కానీ, గ్రౌండ్ రియాలిటీ వేరుగా ఉందన్నారు. రివ్యూలతో సంబంధం లేకుండా సినిమాకు మంచి టాక్ వచ్చిందన్నారు. ఒక సినిమాకు వర్డ్ ఆఫ్ మౌత్ కీలకం అంటూ ప్రేక్షకుల ద్వారా మంచి టాక్ దక్కిందని తెలిపారు. 'అఖండ 2' మూవీకి ప్రేక్షకాదరణ దక్కినప్పటికీ.. ఇండస్ట్రీలో కాస్త నెగెటివిటీతో పాటు మిక్స్‌డ్ రిపోర్ట్ ఉందని రామ్ ఆచంట తెలిపారు.



## పెళ్లి తర్వాత ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు

యంగ్ బ్యూటీ శోభిత ధూళిపాళ, అక్కినేని నాగచైతన్య ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొద్ది కాలంపాటు డేటింగ్‌లో ఉన్న వీరిద్దరు ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ రెస్పాండ్ కాకుండా.. ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ షాకిచ్చారు. సింపుల్‌గా అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత చైతు వరుస చిత్రాల్లో నటిస్తూ హిట్స్ సాధిస్తున్నాడు. కానీ శోభిత మాత్రం కొద్ది రోజులు పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ఆసక్తికర కామెంట్స్ చేసింది. వివాహం జరిగి ఏడాది పూర్తి కావడంతో తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు విషయాలు వెల్లడించింది. "ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు. చైతుని పెళ్లి చేసుకున్నాక ఎన్నో చేయాలనుకున్నాను. హైదరాబాద్ మొత్తం చుట్టేయాలనుకున్నాను. కానీ కుదరలేదు. 2 సినిమాలతో బిజీ కావడం వల్ల నా కల నెరవేరలేదు. పెళ్లి తర్వాత దాదాపు 160 రోజులపాటు ఆ చిత్రాల షూటింగ్స్‌లో పాల్గొన్నాను. దాని కోసం ఎక్కువగా తమిళనాడులోనే ఉండాల్సి వచ్చింది. వివాహం తర్వాత నా భర్తను విడిచి ఉండాల్సిన రోజులు పెళ్లి తర్వాత వస్తాయని అస్సలు అనుకోలేదు" అని చెప్పింది. ఆ తర్వాత యాంకర్ తన వైవాహిక జీవితం గురించి ప్రశ్నించగా.."మనకు ఏదైనా ఒక విషయం నచ్చింది అంటే దానిని ఎలాగైనా సరే సాధిస్తాము. ఇక నచ్చకపోతే ఎంత సులభమైన పనైనా సరే కష్టంగా అనిపిస్తుంది" అని అన్నారు. శోభిత చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో మారడంతో నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. కాగా.. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృష కర్మ' మూవీ చేస్తున్నాడు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభించగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



## 16 ఏళ్లకే హీరోయిన్‌గా ఇండస్ట్రీ హిట్.. ఆ ఒక్క కారణంతో సినిమాలకు దూరమైన బ్యూటీ!

16 ఏళ్ల వయసులో బాలివుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. తొలి సినిమాతోనే తిరుగులేని స్టార్ డమ్ తెచ్చుకుంది. 90వ దశకంలో ఇండస్ట్రీని ఒక ఊపు ఊపేసిన హీరోయిన్‌లలో రాగేశ్వరి లూంబా ఒకరు. ఉత్తరాధిన ఈ బ్యూటీకి ఒకప్పుడు ఓ రేంజ్‌లో ఫాలోయింగ్ ఉండేది. తొలి సినిమాతోనే తిరుగులేని స్టార్ డమ్ తెచ్చుకుంది. అన్యపాండే తండ్రి చంకీపాండే హీరోగా నటించిన అంఖేన్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రాగేశ్వరి ఓ ఊపు ఊపింది. ఈ సినిమా అప్పట్లో క్రియేట్ చేసిన రికార్డులు అన్నీ ఇన్నీ కావు. ఆ ఏడాది రిలీజైన సినిమాల్లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 'మై ఖిలాడి తు అనారీ'లో నటించింది. ఈ సినిమా కూడా అప్పట్లో వండర్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సైఫ్ ప్రేయసిగా నటించిన ఈ బ్యూటీ అక్షయ్ కుమార్‌కు చెల్లెలిగా నటించింది. అంతేకాకుండా ఈ సినిమా తర్వాత.. ఈ బ్యూటీని చాలా మంది అక్షయ్ కుమార్ చెల్లెలిగానే గుర్తుపెట్టుకున్నారు. వీళ్లిద్దరి అన్న, చెల్లెలి కాంబినేషన్ కలిసింది అంత హిట్టయింది. హీరోయిన్‌గా మాత్రమే కాదు సింగర్‌గా కూడా ఒక ఊపు ఊపింది రాగేశ్వరి. 90లలో ఈ బ్యూటీ పాటలకు శ్రోతలు పిచ్చెక్కిపోయేవాళ్లు. తన గాత్రంతో తిరుగులేని పాపులారిటీ తెచ్చుకున్నారు. అలాంటి స్టార్ డమ్ తెచ్చుకున్న ఈ బ్యూటీ సడెన్‌గా సినిమాలకు దూరమైపోయింది. 2000 సంవత్సరంలో, ఈ బ్యూటీకి పక్షవాతం వచ్చింది. ఎడమ భాగం పూర్తిగా కదలకుండా అయింది. కొంత కాలం చికిత్స తీసుకుని మళ్లీ మామూలు స్థితికి వచ్చింది.

# స్పోర్ట్స్

## ఆసియా కప్- 2025: భారత్ ఘన విజయం

ఆసియా క్రికెట్ మండలి మెన్స్ అండర్-19 ఆసియా కప్-2025 టోర్నీలో భారత్ శుభారంభం చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో శుక్రవారం నాటి మ్యాచ్‌లో ఏకంగా 234 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

దుబాయ్‌లో ఐసీసీ అకాడమీ వేదికగా భారత్- యూఏఈ మ్యాచ్‌తో ఈ వన్డే ఫార్మాట్ టోర్నీకి తెరలేచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. భారత్ బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 50 ఓవర్లలో కేవలం ఆరు వికెట్లు నష్టపోయి ఏకంగా 433 పరుగుల రికార్డు స్కోరు సాధించింది.

### దంచికొట్టిన భారత బ్యాటర్లు

ఇందులో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీది కీలక పాత్ర. పద్నాలుగేళ్ల ఈ చిచ్చరపిడుగు కేవలం 95 బంతుల్లోనే 171 పరుగులతో దుమ్ములేపాడు. అతడి ఇన్నింగ్స్‌లో తొమ్మిది ఫోర్లు, 14 సిక్సర్లు ఉండటం విశేషం. ఇక వన్‌డౌన్ బ్యాటర్ ఆరోన్ జార్జ్ (69), ఆ తర్వాతి స్థానంలో వచ్చిన విహాన్ మల్హోత్రా (69) అర్ధ శతకాలతో సత్తా చాటగా.. వేదాంత్ త్రివేది (38) కూడా రాణించాడు. ఆఖర్లో వికెట్ కీపర్ బ్యాటర్ అభిజ్ఞాన్ కుందు (17 బంతుల్లో 32 నాటౌట్), కనిష్క్ చౌహాన్



(12 బంతుల్లో 28) దంచికొట్టారు. అయితే, కెప్టెన్, ఓపెనర్ ఆయుశ్ మాత్రే (4) మాత్రం నిరాశపరిచాడు. ఇక యూఏఈ బౌలర్లలో యుగ్ శర్మ, ఉద్దిశ్ సూరి చెరో రెండు వికెట్లు తీయగా.. షాలోమ్ డిసౌజా, కెప్టెన్ యాయిన్ రాయ్ తలా ఒక వికెట్ దక్కించుకున్నారు.

### కుదేలైన యూఏఈ బ్యాటింగ్ ఆర్డర్

ఇక భారత్ విధించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ ఆది నుంచే తడబడింది. ఓపెనర్లు కెప్టెన్ యాయిన్ రాయ్ (17), షాలోమ్ డిసౌజా (4).. వన్‌డౌన్ బ్యాటర్ అయాన్ మిస్బా (3) విఫలమయ్యారు. నాలుగో స్థానంలో ఆడిన ముహమ్మద్ రేయాన్ ఖాన్ (19) కూడా నిరాశపరిచగా.. అహ్మద్ హుదాదాద్ డకౌట్ అయ్యాడు. మిగతా వారిలో నూరుల్లా ఆయోబి 3 పరుగులకే పెవిలియన్ చేరగా.. ఐదో నంబర్ బ్యాటర్ పృథ్వీ మధు (50), ఉద్దిశ్ సూరి (106 బంతుల్లో 78 నాటౌట్) గట్టి పోరాటం చేశారు. వీరికి తోడుగా వికెట్ కీపర్ బ్యాటర్ సలే అమీన్ (20 నాటౌట్) తన వంతు ప్రయత్నం చేశాడు.

### 234 పరుగుల తేడాతో జయభేరి

అయితే, భారత బౌలర్ల ధాటికి 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 199 పరుగులకే యూఏఈ పరిమితమైంది. ఫలితంగా యువ భారత్ 234 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ రెండు వికెట్లు తీయగా.. కిషన్ కుమార్ సింగ్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ మల్హోత్రా తలా ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. భారత్ తదుపరి డిసెంబరు 14న చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఢీకొట్టనుంది.

## టీ20ల్లో నితీశ్ రెడ్డి హ్యాట్రిక్.. అయినా ఆంధ్రకు తప్పని ఓటమి..!

భారత జట్టు ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి దేశవాళీలో హ్యాట్రిక్‌తో మెరిశాడు. టీ20 ఫార్మాట్లో జరుగుతున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆంధ్రకు ఆడుతున్న నితీశ్ మధ్యప్రదేశ్‌పై వరుసగా మూడు వికెట్లు తీశాడీ పేసర్. పుణేలోని డీవై పాటిల్ అకాడమీలో శుక్రవారం స్వల్ప ఛేదనకు దిగిన ఎంపీ టాపార్డర్‌ను కుప్పకూల్చాడీ మీడియం పేసర్. బ్యాట్‌తోనూ నితీశ్ (27పరుగులు) మెరిసినా ఆంధ్ర జట్టు ఓటమి తప్పించుకోలేకపోయింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ సూపర్ లీగ్ గ్రూప్ ఏలోని ఆంధ్ర, మధ్యప్రదేశ్ పుణేలో తలపడ్డాయి. స్వల్ప స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో ఆంధ్రకు ఎంపీ జట్టు షాకిచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్రను ఎంపీ ఆఫ్ స్పిన్నర్ శివం శుక్లా(4-23), మీడియం పేసర్ త్రిపేశ్ సింగ్(3-31), రాహుల్ బాథమ్(2-9)లు దెబ్బకొట్టారు. నితీశ్ కుమార్ 25బంతుల్లో 27 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా ఆంధ్ర 112కే పరిమితమైంది. అనంతరం ఛేదనలో మధ్యప్రదేశ్‌ను హ్యాట్రిక్‌తో దెబ్బకొట్టాడు నితీశ్. మూడో ఓవర్ నాలుగో బంతికి హెచ్ గవిల్(5) బౌల్డ్ చేశాడు. ఐదో బంతికి హర్‌ప్రీత్(0) స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇక హ్యాట్రిక్ బంతికి కెప్టెన్ రజత్ పాటిదార్(0) ఆడిన బంతి అనూహ్యంగా వికెట్లను గిరాటేసింది. అంతే%ా% బౌల్డ్ కావడతో 14 పరుగులకే మూడు బిగ్ వికెట్లు కోల్పోయింది ఎంపీ. కాసేపటికే వెంకటేశ్ అయ్యర్(22) సైతం వెనుదిరగగా.. మ్యాచ్ ఆంధ్ర వైపు మళ్లింది. కానీ, బాథమ్ (35)- రిషభ్ చౌహాన్(47)లు 73 పరుగుల కీలక భాగస్వామ్యంతో ఎంపీని గెలిపించారు.



## ఆందోళన కలిగిస్తున్న సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్ ఫామ్..

## ఇద్దరి సమర్థించిన అసిస్టెంట్ కోచ్ డోస్చేట్!

ముల్లాన్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20లో భారత్ ఘోర పరాజయం పాలైంది. 51 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయిన టీమిండియాకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ ఆందోళన కలిగిస్తున్నది. ఇద్దరు వరుసగా విఫలమవుతున్న నేపథ్యంలో పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ మాత్రం ఇద్దరు ప్లేయర్లను సమర్థించాడు. ఇద్దరు ప్లేయర్స్‌తో జట్టుకు ముప్పు లేదని.. త్వరలోనే ఫామ్‌లోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముల్లాన్‌పూర్ మ్యాచ్‌లో సూర్యకుమార్ 5 పరుగులు, శుభ్‌మన్ గిల్ డకౌట్‌గా వెనుదిరిగాడు. కీలకమైన టీ20 ప్రపంచకప్‌కు ముందు ఇద్దరి ఫామ్‌లో లేకపోవడంతో జట్టు మేనేజ్‌మెంట్‌ను కలవరానికి గురి చేస్తున్నది. కానీ, అసిస్టెంట్ కోచ్ దీన్ని తోసిపుచ్చాడు. రెండు మ్యాచుల్లోనే వైఫల్యాలను అతిగా చేయాల్సిన అవసరం లేదని డోస్చేట్ పేర్కొన్నారు. గిల్ బ్యాటింగ్‌ను సమర్థిస్తూ.. తొలి మ్యాచ్‌లో పవర్ ప్లేలోనే బౌలర్లపై ఎదురుదాడి చేయాలని చెప్పామని.. కటక్ వికెట్ అంత బాగాలేదని.. కాబట్టి దాన్ని విస్మరిస్తున్నట్లు తెలిపారు. రెండు మ్యాచ్‌లో లుంగి ఎన్గిడి వేసిన అద్భుతమైన డెలివరీకి గిల్ అవుట్ అయ్యాడని.. మంచి ఫామ్‌లో లేనప్పుడు అలాంటి డెలివరీలను ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పుకొచ్చాడు. సూర్య, గిల్‌కు మద్దతు తెలుపుతూ వారి క్లాస్ తమకు తెలుసునని.. ఇద్దరి ఐపీఎల్ రికార్డులను ఒకసారి చూడాలని సూచించారు. స్థిరంగా 700-800 పరుగులు చేస్తున్నారని.. ఇద్దరిపై పూర్తి నమ్మకం తెలిపాడు. జట్టు ప్రణాళిక, సెటప్‌లో గణనీయమైన పురోగతిని సాధించామని.. నాణ్యమైన ఆటగాళ్లు, కెప్టెన్లకు మద్దతు ఇవ్వాలన్నారు. బయటి నుంచి ఆందోళన ఉండొ చ్చని.. సరైన సమయంలో ఇద్దరు తమ ఆటతోనే బదులిస్తాం ఁని తాము నమ్ముతున్నామన్నారు. 2024 టీ20 ప్రపంచ కప్ నుంచి సూర్యకుమార్ 26 ఇన్నింగ్స్‌లలో 18.73 సగటుతో 431 పరుగులు చేశాడు. 2025లో టీ20 జట్టులోకి తిరిగి వచ్చినప్పటి నుంచి గిల్ 14 ఇన్నింగ్స్‌లలో 263 పరుగులు చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేదు. అయిన ప్పటికీ ఇద్దరి ఆటగాళ్ల సామర్థ్యాన్ని బట్టి చూస్తే ఫామ్ గురించి ఆందోళన అవసరం లేదన్నాడు. ఇంగ్లండ్‌లో కెప్టెన్సీ బాధ్యత లు స్వీకరించిన తర్వాత గిల్‌పై ప్రభావం చూపిందని.. అతిగా ఆలోచించడం మొదలుపెట్టి ఉండవచ్చని డోస్చేట్ అంగీకరిం చారు. ఇంగ్లండ్‌లో శుభ్‌మాన్ కెప్టెన్‌గా, జట్టును గర్వంగా నడిపించిన విధానం టీ20లపై సైతం కొంత ప్రభావం చూపించిందని.. దాంతో స్వేచ్ఛగా ఆడటానికి సంకోచిస్తుండ వచ్చని చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటన చివరలో సహ జంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించా మని చెప్పాడు. సూర్యకుమార్ ఫామ్, కెప్టెన్సీని కోచ్ ప్రశంసిం చాడు. సూర్య క్వాలిఈ గురించి ఎలాంటి సందేహం లేదని.. నెంబర్ త్రీ అయితే పరుగులు చేయడం ముఖ్యమని.. ఆ సమ యంలో ఒత్తిడి ఉంటుందన్నారు. కొంతకాలంగా ఆశించిన స్థాయిలో ఆడలేదని.. కానీ, అదేం పెద్ద ఆందోళన కాదని చెప్పాడు.



PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.




## 44మంది విద్యార్థులకు అస్వస్థత
# సర్కార్‌బడిలో ఫుడ్ పాయిజన్



**సామాన్యుడి అస్త్రం, కొండాపూర్ :** హైదరాబాద్ మాదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయ్యింది. చంద్రనాయక్ తాండ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో ఫుడ్ పాయిజన్ జరగటంతో 44 మంది విద్యార్థులు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్న భోజనం చేసిన గంట తర్వాత కడుపు నొప్పి తో విద్యార్థులు బాధపడ్డారు. దీంతో విద్యార్థులను కొండాపూర్ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఫుడ్ పాయిజన్ కారణంగానే అస్వస్థతకు గురైనట్టు ప్రాథమికంగా వైద్యులు నిర్ధారించారు. టీచర్లు ఘటనకు సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు.ఆరుగురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండటంతో నానక్ రాంగూడా రెయిన్ బో హాస్పిటల్ కు

తరలించారు. ప్రస్తుతం 38 మంది విద్యార్థులు కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు అధికారులు తెలిపారు.

**విద్యార్థులు తెలిపిన వివరాల ఇలా:**
మాదాపూర్ చంద్రనాయక్ తండాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 140 మంది




విద్యార్థులు చదువుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనంలో అన్నం, పప్పు, ఆటుకర్రీ, పాయసం వడ్డించారు. . మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత 3గంటల సమయంలో పాఠశాలలోని క్లాస్లోంలో విద్యార్థులు కడుపునొప్పి, వాంతులు చేసుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు వెంటనే విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అస్వ స్థితకు గురైన 44 మంది విద్యార్థులను అంబులెన్స్ ల్లో కొండాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో నానక్రాంగూడలోని రెయిన్బో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 38 మంది విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని జిల్లా ఆసుపత్రి పిల్లల వైద్యులు డా. మహేష్ కుమార్, డా. గాయత్రి తెలిపారు. ఇప్పటికే 30 మంది విద్యార్థులను ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించినట్లు చెప్పారు. మధ్యాహ్నం భోజనం తిని అస్వస్థతకు గురై ఆసుపత్రిలో విద్యార్థులను కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో డీఈఓ సుశీంధ్రరావు, డీఎంహెచ్ లలితాదేవి, శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి, గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ బాలరాజ్ పరామర్శించి, విద్యార్థుల ఆరోగ్యంపై ఆరా తీశారు.

ఫుడ్ పాయిజన్ విషయం సుమారుగా రెండు నుంచి రెండున్నర గంటల మధ్యలో జరిగింది. నాకు తెలిసిన వెంటనే నేను అక్కడ చేరుకోవడం జరిగింది చేరుకొని అప్పటికే అంబులెన్స్ లో పిల్లల్ని కొండాపూర్ ఏరియల్ హాస్పిటల్ కి పంపించండి అని చెప్పను స్కూల్ టీచర్స్ కూడా లానే పంపించారు. ఈ ఫుడ్ పాయిజన్ అనేది అక్షయ పాత్రకు సంబంధించినటువంటి ఒక ప్రైవేట్ ఆర్గనైజేషన్ నుంచి సప్లై చేయడం జరుగుతుంది. ఇదే మెనూ ను 33 వేలమందికి పంపారు. నిర్మాణ ఆర్గనైజేషన్ అనే ఒక ప్రైవేట్ సంస్థ నుంచి ఎప్పుడు పెట్టినట్టుగానే పప్పు అన్నము పాయసం ఇలాంటి లంచ్ కి పంపించారు. ప్రస్తుస్తం ఇక్కడ ఉన్నటువంటి 33 మంది పిల్లలకి ఎటువంటి సమస్య అయితే లేదు మేము అందరితో మాట్లాడాము డాక్టర్ కూడా ఎలాంటి సమస్యలేదు అని చెప్పారు. పిల్లలను డిశ్చార్జ్ చేసి తల్లిదండ్రులకు అప్పగించము. ఈ ఫుడ్ పాయిజన్ సంబంధించి శాంపుల్ కూడా కలెక్ట్ చేసి ల్యాబ్ కు పంపించడం జరిగింది.

- శేరిలింగంపల్లి ఎం ఇ ఓ




# రెజొనాన్స్ స్కూల్స్‌కు అనుమతుల్లేవు
## - మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీఈవో


**అస్త్రం , నిఘావిభాగం :** ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థగా ప్రచారం చేసుకుంటున్న రెజొనాన్స్ పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) విజయకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. మెడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, బాచుపల్లి ప్రాంతాల్లో రెజొనాన్స్ పాఠశాలలు బ్రాంచీల పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్పటికీ,పాఠశాల నిర్వహణకు, ప్రవేశ పరీక్షల నిర్వహణకు, మెగా 'రెస్పో ఫెస్ట్' పేరుతో నిర్వహించనున్న కార్యక్రమానికి విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని డీఈవో స్పష్టం చేశారు.

**ప్రవేశ పరీక్షలకు దూరంగా ఉండండి: డీఈవో హెచ్చరిక**
ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు విద్యార్థులు హాజరు కావద్దని డీఈవో విజయకుమారి తల్లిదండ్రులకు స్పష్టమైన సూచనలు చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పరీక్షలు, కార్యక్రమాలు చట్టవిరుద్ధమని, వాటికి హాజరైతే విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. అలాగే, అనుమతులు లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రులు ఆకర్షణీయ ప్రకటనలు, ర్యాంకుల ప్రచారానికి మోసపోవద్దని సూచించారు.

**రంగారెడ్డి జిల్లాలోనూ కార్పొరేట్ స్కూల్‌ల పట్ల అనుమానాలు**
మెడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రెజొనాన్స్ వ్యవహారం వెలుగులోకి రావడంతో,రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న కార్పొరేట్ స్కూల్‌లపైనా అనుమానాలు మొదలయ్యాయి. రంగారెడ్డి జిల్లాలోని మియాపూర్, మదీనాగూడ, నల్లగండ్ల, చందానగర్, గచ్చిబౌలి, శేరి లింగంపల్లి పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా, స్కూల్ పేరుతో కోచింగ్ సెంటర్లు, సీబీఎస్ఈ / ఐఐటీ ఫౌండేషన్ పేర్లతో ప్రచారం జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కొన్ని స్కూల్‌లు "అనుమతులు ప్రాసెస్‌లో ఉన్నాయి" అంటూ ఏళ్ల తరబడి విద్యార్థులను చేర్చుకుంటూ, ఫీజులు వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి.

**తల్లిదండ్రుల ఆందోళన**
రెజొనాన్స్ పాఠశాలల వ్యవహారంతో తమ పిల్లల చదువు చట్టబద్ధమేనా? ఇచ్చే సర్టిఫికెట్లకు గుర్తింపు ఉంటుందా? ఫీజులు తిరిగి వస్తాయా? అన్న సందేహాలతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "పెద్ద పేరున్న సంస్థ కాబట్టి నమ్మాం.ఇప్పుడు అనుమతులే లేవని చెబితే మా పిల్లల భవిష్యత్తు ఏంటి?" అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**విద్యాశాఖ కఠిన చర్యలపై దృష్టి**
మెడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రెజొనాన్స్ స్కూల్స్‌పై చర్యలు తీసుకునే దిశగా విద్యాశాఖ కదులుతుండగా, రంగారెడ్డి జిల్లాలోనూ అనుమతుల్లేని స్కూల్‌లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అనుమతుల జాబితా బహిర్గతం చేయాలి, చట్టవిరుద్ధ స్కూల్‌లపై సీజ్ చర్యలు తీసుకోవాలి, ఫీజుల వసూలుపై స్పష్టత ఇవ్వాలి అని కోరుతున్నారు. మొత్తానికి పేరెంత పెద్దదైనా ప్రచారం ఎంత ఆకర్షణీయమైనదైనా,అనుమతులు లేని పాఠశాలలు చట్టానికి లోబడాల్సిందేనన్న సందేశాన్ని రెజొనాన్స్ వ్యవహారం స్పష్టంగా చెబుతోంది.



**మెడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రెజొనాన్స్ స్కూల్స్‌కు డీఈవో నో!**

**రంగారెడ్డి జిల్లాలోనూ ఇదే తరహా పరిస్థితి?**

**ప్రవేశ పరీక్షలకు దూరంగా ఉండండి: డీఈవో హెచ్చరిక**

**విద్యాశాఖ కఠిన చర్యలపై దృష్టి**

